


16లో

పంటల మార్పిడి దిశగా
రైతులను ప్రోత్సహించాలి : కలెక్టర్ స్నేహశబరీష్



వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 9, మే 2026 — 16 పేజీలు



గోవిందుని సన్నిధిలో రాజకీయ రచ్చ

మంజూర్ నగం వెంకన్న ఆలయ పాలక మండలి ప్రమాణస్వీకారంలో ఉద్రిక్తత

నియామకాలు అనైతికమంటూ మాజీ ఎమ్మెల్యే గండ్ర నిరసన

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అరెస్ట్..

రోడ్డుపై బైటాయించిన గండ్ర

చెరువు శిఖం భూమిలో ఆలయ నిర్మాణంపై ముదిరిన వివాదం

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాత వార్త, మే 8: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్ శ్రీ భూనీల సమేతా వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం రాజకీయ పోరాట వేదికగా మారింది. ఆలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకార కార్యక్రమం సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. భక్తి కీర్తనలతో మార్మోగాల్సిన ఆలయ పరిసరాలు రాజకీయ నినాదాలతో హోరెత్తాయి.

2లో

బంధం చెరువు శిఖం భూములు
కబ్జా..!

2లో

ప్రభుత్వ భూములను కాపాడాలి

19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ కలెక్టర్‌కు వినతి

హైడ్రా తరహాలో మానుకోటలో మాడ్ర ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ పట్టణంలోని బంధం చెరువు శిఖం భూములను కొంతమంది దండగులు కబ్జాకు పాల్పడుతున్నట్లు 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ ఆరోపించారు. ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపాలిటి శాఖల అధికారులకు సంబందిత వినతిని అందజేశారు.



సీనియర్ నాయకులపై
2లో

చిన్నచూపు..!

ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీలో అంతర్మథనం

జిల్లా అధిష్టానంపై అలిగిన సీనియర్ కార్యకర్తలు

కొత్తగా వచ్చిన నేతలకు పెద్దపీఠం వేయడంతో ఆగ్రహం

అధిష్టానం పునరాలోచించాలని సూచిస్తున్న అభిమానులు

వరంగల్, ఆత్మకూరు ప్రభాతవార్త : పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తల మనుషుల్లో అంతర్మథనం మొదలయ్యింది. తాజాగా మండల కేంద్రంలో జరిగిన పదవుల కేటాయింపులు చర్చనీయాంశంగా మారింది. మండల పార్టీ అధ్యక్ష పదవిని అనుంగ అనుచరులకు సన్నిహితులకు జిల్లా కమిటీలో కీలక బాధ్యతలను కేటాయించడం సీనియర్ కార్యకర్తలు జీర్ణించు కోలేక పోతున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

గోవిందుని సన్నిధిలో రాజకీయ రచ్చ

మంజూర్ నగం వెంకన్న ఆలయ పాలక మండలి ప్రమాణస్వీకారంలో ఉద్రిక్తత

నియామకాలు అనైతికమంటూ మాజీ ఎమ్మెల్యే గండ్ర నిరసన

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అరెస్ట్, రోడ్డుపై బైటాయించిన గండ్ర

చెరువు శిఖం భూమిలో ఆలయ నిర్మాణంపై ముదిరిన వివాదం

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాత వార్త, మే 8:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్ శ్రీ భూనీల సమేతా వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం రాజకీయ పోరాట వేదికగా మారింది. ఆలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకార కార్యక్రమం సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. భక్తి కీర్తనలతో మార్మోగాల్సిన ఆలయ పరిసరాలు రాజకీయ నినాదాలతో హోరె త్తాయి. సర్వే నెంబర్ 209లోని చెరువు శిఖం భూమిలో ఈ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడంపై మొదటి నుంచీ వివాదం కొనసాగుతోంది. గతంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పర్యవేక్షణలో ఉన్న ఆలయం ప్రస్తుతం దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ క్రమంలోనే పాలక మండలి నియామకంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఉద్రిక్తతల మధ్యే అధికారులు ప్రమాణస్వీకార క్రతువును పూర్తి చేశారు.

గడువు ముగింట... పాలక మండలి ప్రమాణస్వీకారం

మంజూర్ నగర్ శ్రీ భూనీల సమేతా వేంకటేశ్వర స్వామి ఆలయం వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతూ చర్చనీయంశం అవుతుంది. మొదట మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పర్యవేక్షణలో ఉన్న ఆలయం తర్వాత ఎండోమెంట్‌లోకి వెళ్లింది. ఎండోమెంట్ పరిధిలో ఉన్న ఆలయంకు గత నెల 10వ తేదిన నలుగురు సభ్యులతో కుడిన ఆలయ కమిటీని ఎండోమెంట్ డైరెక్టర్ నియమిస్తూ ఉత్వర్వులు వెలువరించారు. ఇన్నాళ్లు గోప్యంగా ఉంచిన పాలనమండలి నియామకం శుక్రవారం రోజున తెరపైకి వచ్చింది. ఎండోమెంట్ శాఖ నిబంధనల ప్రకారం పాలన మండలి ప్రకటించిన 30 రోజుల్లో కమిటిని కొలువుదీరకపోతే రద్దు అయ్యి అవకాశం ఉంటుంది. దీంతో హుటహుటిన పాలక మండలి కమిటికి కాంగ్రెస్ నేతలు ఏర్పాట్లు చేశారు. మరోవైపు ఆలయ అంశం కోర్టు పరిధిలో ఉంటడం, ఆలయ నిర్మాణం ఇంకా పూర్తికాక పోవడం వంటి కారణాలతో కమిటి నియామకను మాజీ ఎమ్మెల్యే గండ్ర అడ్డుకుంటారానే కారణంతో సరిగ్గా హైకోర్టు సెలవుల నేపథ్యంలో పాలనమండలి ప్రమాణాస్వీకరను తెరపైకి తెచ్చారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.

అనైతికం అంటూ నిరసన

కొత్త పాలక మండలి నియామకం నిబంధనలకు విరుద్ధమని, ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆలయానికి చేరుకున్నాయి. గతంలో తమ



హయాంలో జరిగిన అభివృద్ధిని విస్మరించి, అనైతికంగా కొత్త కమిటీని నియమించారని వారు మండిపడ్డారు. 2023 ఎన్నికల తరువాత ఆలయ నిర్మాణానికి అనేక అవరోధాలు సృష్టించారని ఆయన ఆరోపించారు. ఆలయం చెరువు శిఖం భూమిలో నిర్మించారని కొంతమంది కోర్టును ఆశ్రయించగా, తాము కూడా న్యాయపోరాటం చేశామని తెలిపారు. ఈ క్రమంలో కోర్టు స్టే ఇచ్చిందని గుర్తుచేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ప్రోత్సాహంతో ఆలయాన్ని ఎండోమెంట్ శాఖకు అప్పగించే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. దీనిపై మళ్లీ కోర్టును ఆశ్రయించగా, ఆలయ నిర్మాణం పూర్తయ్యాకే ఎండోమెంట్ పరిధిలోకి తీసుకోవాలని కోర్టు ఆదేశాలు ఇచ్చిందన్నారు. కొన్ని రోజుల క్రితం ఆలయ కమిటీలో సభ్యత్వం కోసం దరఖాస్తులు కోరగా తమవైపు నుంచే దరఖాస్తులు సమర్పించామని, అయితే ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా కమిటీ ఏర్పాటు చేసి ఇప్పుడు ప్రమాణ స్వీకారం నిర్వహించడం సరికాదన్నారు. ఎక్కడా లేని హడావుడి ఈ ఆలయం విషయంలో ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. ఆలయ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని, దీనిని పూర్తి చేసేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని ఆయన కోరారు.

ఘర్షణ పర్వం.. పోలీసుల మోహరింపు

బీఆర్ఎస్ నేతల రాకను కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా ప్రతిఘటించారు. ఇరువర్గాల మధ్య పరిస్థితి గోడవ పెద్దది అయ్యే అవకాశం ఉండటంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భారీగా పోలీసు బలగాలను మోహరించారు. మొదట మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆలయం ప్రత్యేక పూజలు చేసి మీడియాతో మాట్లాడి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆలయంలోనే ఉన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిని పోలీసులు అరెస్ట్ చేయడంతో ఉద్రిక్తత తలెత్తింది. జ్యోతి సొమ్మసిల్లి పడిపోవడంతో ప్రైవేటు హస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న గండ్ర వెంకటరమణారెడ్డి అంబేద్కర్ సెంటర్ వద్ద బైటాయించి నిరసన తెలిపారు.

భక్తుల ఆందోళన

దైవ సన్నిధిలో రాజకీయ ఆధిపత్యం కోసం ఇరు పార్టీల నాయకులు బాహా బాహీకి దిగడంపై సామాన్య భక్తులు అసహనం వ్యక్తం చేశారు. నిరసనల కారణంగా దర్శనానికి వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

కబ్జాకు గురవుతున్న బంధం చెరువు శిఖం భూములు

-ప్రభుత్వ భూములను కాపాడాలి

-19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ కలెక్టర్‌కు వినతి

-హైడ్రా తరహాలో మానుకోటలో మాడ్ర ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:


మహబూబాబాద్ పట్టణంలోని బంధం చెరువు శిఖం భూములను కొంతమంది దండగులు కబ్జాకు పాల్పడుతున్నట్లు 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ ఆరోపించారు. ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపాలిటి శాఖల అధికారులకు సంబందిత వినతిని అందజేశారు. ఈ స ందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ 19వ వార్డులోని బంధంచెరువు శిఖం భూమిలో అర్ధరాత్రి సమయంలో డోజర్ల సహాయంతో స్థలాన్ని చదును చేస్తున్నారనే సమాచారం మాకు అందిన వెంటనే మేము అక్కడకు వెళ్లగా డోజర్, ట్రాక్టర్‌లను తీసుకొని అక్కడి నుండి వారు పారిపోయారని తెలిపారు. మరుసటి రోజు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో అక్కడకు చేరుకొని వారిని నిలదీయగా అధికారుల ముందే మహిళా ప్రజాప్రతినిధి అని చూడకుండా ఇష్టారీతిలో మాట్లాడుతూ ఏం చేసుకుంటావో చేసుకోమని బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. బంధం చెరువు శిఖం భూముల కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైడ్రా తరహాలో మహబూబాబాద్‌లో మాడ్ర ఏర్పాటు చేయాలన్నారు. కబ్జాకు గురవుతున్న భూమిని ప్రభుత్వం స్వాదీనం చేసుకొని అందులో ట్యాంక్ బండ్ నిర్మాణం జరుగనున్న నేపథ్యంలో బంధం చెరువు చుట్టూ హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను కబ్జాకు గురికాకుండా పరిరక్షించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆమె కోరారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన

చిన్న గూడూరు,ప్రభాతవార్త,మే 8.

మండల కేంద్రంలోని రైస్ మిల్లు దగ్గర జిల్లా ఎస్పి శబరిష ఆదేశానుసరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాత ప్రదర్శన కార్యక్రమంలో మూఢనమ్మకాలు, మహిళలపై అత్యాచారాలు, వేదింపులు, డయల్ 100 తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మరిపెడ సీఐ పవన్ మాట్లాడుతూ సైబర్ నేరాలు,ఈవీజింగ్, గంజాయి,ఆన్లైన్ గేమింగ్, సీసీకెమెరాల ప్రాధాన్యత,వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మహిళలు చిన్నారుల రక్షణ సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఎస్ఐ కుశకుమార్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం ఇచ్చి సమీప పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్,ఉపసర్పంచ్ జీవన్,వార్డు సభ్యులు శేఖర్, కళాజాత బృందం సభ్యులు పృథ్వీరాజ్, సతీష్, తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





సీనియర్ నాయకులపై చిన్నచూపు

ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీలో అంతర్మథనం

జిల్లా అధిష్టానంపై అలిగిన సీనియర్ కార్యకర్తలు

కొత్తగా వచ్చిన నేతలకు పెద్దపీఠం వేయడంతో ఆగ్రహం

అధిష్టానం పునరాలోచించాలని సూచిస్తున్న అభిమానులు

వరంగల్/ఆత్మకూరు ప్రభాతవార్త :

పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తల మనుషుల్లో అంతర్మథనం మొదలయ్యింది. తాజాగా మండల కేంద్రంలో జరిగిన పదవుల కేటాయింపులు చర్చనీయాంశంగా మారింది. మండల పార్టీ అధ్యక్ష పదవిని అనుంగ అనుచరులకు సన్నిహితులకు జిల్లా కమిటీలో కీలక బాధ్యతలను కేటాయించడం సీనియర్ కార్యకర్తలు జీర్ణించు కోలేక పోతున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మండల సోషల్ మీడియాను వేదికగా చేసుకుని పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తీరుపై మండిపడుతున్నారు. తాజాగా మండల అధ్యక్ష పదవి అప్పజెప్పిన నాయకులు పార్టీ కోసం ఎప్పుడు పనిచేశారు ఎక్కడ పనిచేశారని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో కనీసం సభ్యత్వం కూడా లేని వ్యక్తులకు జిల్లా స్థాయి పదవి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. కేవలం బంధుత్వం ఆధారంగా పదవులు కట్టబెట్టడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధమని విమర్శిస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పార్టీ కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలుస్తోంది. కేసులు ఎదుర్కొని, దాడులు భరించి, పార్టీ జెండాను గ్రామాల్లో నిలబెట్టిన నాయకులకు ప్రాధాన్యత ఇవ్వకుండా, పార్టీకి ఎలాంటి సేవలు చేయని వారికి కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకులు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసి గెలిపిస్తే, ఇప్పుడు వారిని పూర్తిగా పక్కన పెట్టారని పలువురు ఆరోపిస్తున్నారు. కష్టపడింది కార్యకర్తలు పదవులు మాత్రం ఒకే సామాజిక వర్గానికా అంటూ సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా అగ్రవర్ణాలకు చెందిన వారికే పెద్దపీట వేస్తూ, బహుజన వర్గాలకు అన్యాయం జరుగు తోందని కాంగ్రెస్ శ్రేణులు మండి పడుతున్నారు. ఈ విషయంపై జిల్లా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి పునరాలోచన చేసి పార్టీ కోసం పనిచేసిన వారికే మండల పార్టీ అధ్యక్షులు జిల్లా పార్టీలో పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నారు. లేని పక్షంలో మండల పార్టీలో అసంతృప్తి జ్వాలలు రగులుతయని అలా జరిగితే పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. తక్షణమే జిల్లా పార్టీ అధిష్టానం చొరవ తీసుకుని అసంతృప్తులను బుజ్జగించాలని పార్టీ అభిమానులు రాజకీయ మేధావులు మండల ప్రజలు కోరుతున్నారు.

వడదెబ్బతో రైతు మృతి

మొగుళ్లపల్లి, మే 8, ప్రభాత వార్త:



వడదెబ్బకు గురై రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని బద్దంపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. బద్దంపల్లి గ్రామానికి చెందిన సామల రాజిరెడ్డి(65) తన పంట చేనువద్దకు వెళ్లి పనులు ముగించుకొని సాయంత్రం ఇంటి చేరుకున్నాడు. ఎండ తీవ్రతతో అస్వస్థతగా ఉందని కుటుంబ సభ్యులకు చెప్పి విశ్రాంతికి ఉపక్రమించబోతు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు 108కి సమాచారం అందివ్వగా అంబులెన్సు అక్కడకు చేరుకునే సరికే రాజిరెడ్డి అప్పటికే మృతి చెందాడు.మృతునికి భార్య రాధ ఉంది. రోజంతా ఎండలో పని చేయడం వల్ల వడదెబ్బతో అస్వస్థతకు గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

గొనె సంచుల అక్రమాల్లో అధికార పార్టీ నాయకులు

-ధాన్యాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

చెన్నారావుపేట, మే 8, ప్రభాతవార్త

రైతులకు ఇవ్వాల్సిన గోనె సంచుల పంపిణిలో అధికార పార్టీ నాయకులే అవకతవకలకు పాల్పడుతున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. మండలంలో గురువారం రాత్రి కురిసిన అకాల భారీ వర్షానికి మొక్కజొన్న వరి పంటలు దెబ్బతిని ధాన్యం నీటిపాలయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే శుక్రవారం మండలంలోని జోజిపేట గ్రామాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తడిచిన ధాన్యాన్ని పరిశీలించి రైతుల బాధలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ





ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కజొన్న ధాన్యం కాంటాలు కావడం లేదని, రైతులు నిత్యం ఆందోళన చేస్తున్న ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. కేంద్రాల్లో రైతన్నలు ఇబ్బందులు పడుతున్నా నాయకులు అటువైపు కూడా చూడటం లేదన్నారు. అకాల వర్షాలు పడటం ఎంతో దురదృష్టకరమన్నారు. కాంటాలు ఆలస్యం కావడం మూలంగానే రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఎలాంటి శరతులు లేకుండా ప్రభుత్వమే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, చింతకింది వంశీ, మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, అమ్మ రాజేష్, కొండవీటి ప్రదీప్‌కుమార్, కోశాధికారి గుర్రం రవి, యూత్ అధ్యక్షుడు మంచోజు మనోజ్, బోడ మురళి, ఎర్ర మల్లారెడ్డి, సంపత్‌రెడ్డి, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు లేకుండా కుట్టు మిషన్లు ఋణాలు అందించాలి

-చింతకింది కుమారస్వామి

నర్సంపేట, మే 8, ప్రభాతవార్త

బీసీ సంక్షేమ శాఖ ద్వారా బీసీ ముస్లిం నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి పథకం ద్వారా 100 సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసిలలోని పేద మహిళా టైలర్లందరికీ ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించాలనీ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి అన్నారు.నర్సంపేటలో జరిగిన కుట్టుమిషన్ మహిళా వృత్తి దారుల సమావేశానికి ఇల్లందుల సాంబయ్య అధ్యక్షత వహించగా బీకెఎం జిల్లా ప్రధానకార్యదర్శి అక్కపెల్లి రమేష్, ఏఐటీయూసీ మార్కెట్ హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ లతో కలిసి కుమారస్వామి మాట్లాడుతూ, కుట్టు మిషన్ శిక్షణలో సర్టిఫికెట్ పొందిన వారు, వితంతువులు నిరుపేదలకు నియోజకవర్గానికి పూర్తి సబ్సిడీతో 1000 ఆటోమెటిక్ కుట్టు మిషన్లు అందించనున్నట్టు



ఎప్రిల్ 27 న ప్రభుత్వం నిర్ణయించినట్టు అందుకోసం త్వరలో అధికారికంగా మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు కోరనున్నట్లు పత్రికల ద్వారా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ పథకాన్ని అందరమూ ఆహ్వానిస్తున్నమనీ, అదే క్రమంలో నియోజకవర్గానికి 1000మంది బీసీలకు మాత్రమే కాకుండా ఎస్సీ ఎస్టీ ఓసిలలోని నిరుపేద మహిళా కుట్టు మిషన్ వృత్తి దారులందరికీ సంఖ్యతో సంబంధం లేకుండా ఈ పథకాన్ని వర్తింపచేయాలనీ అన్నారు.సర్టిఫికెట్ లు ఉన్నా లేకున్నా, స్టిచ్చింగ్ చేస్తున్న మహిళలందరికీ ఈ పథకం వర్తింపచేయాలన్నారు.మహిళా టైలర్లందరికీ క్లాత్ ,స్టిచ్చింగ్ మెటీరియల్ కోసం ప్రభుత్వమే ష్యూరిటిగా బ్యాంకుల ద్వారా లక్షరూపాయల వరకు సబ్సిడీ ఋణాలు అందించి మహిళా టైలర్ వృత్తిని బలోపేతం చేయాలన్నారు.ఈ సమావేశంలో గుంటోజు పూజ, ముత్యాల లక్ష్మి. గుంటోజు మోనిక, గుంటోజు పద్మావతి, లత శ్రావ్య అక్షిత, ఉమా సౌమ్య మమత భవాని తోకల హైమ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు చేయడం అలవర్చుకోవాలి

దుగ్గొండి, మే 8, ప్రభాతవార్త

ఒక నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఎవరిపైనా ఆధారపడకుండా జీవించవచ్చునని సమితి ఉపాధ్యక్షుడు యార మహేందర్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో చైతన్య పురుషుల పొదుపు సంఘం 27వ వార్షిక మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పురుషుల సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. ప్రైవేటు వడ్డీవ్యాపారస్తుల వద్దకు వెళ్లి ఇబ్బందులు పడకుండా పొదుపు సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. పురుషుల సంఘంలో సభ్యత్వం పొందాలన్నారు. గ్రామాల్లో పురుషుల సంఘాలను బలోపేతం చేసే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇజ్జగిరి



యశ్వంత్, గాజు వెంకటేశ్వర్లు, సంఘం అధ్యక్షుడు అనుమాండ్ల ఈశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మామునూరి విజ్ఞేశ్వర్, ఈదుల గణపతి, కుమారస్వామి, షరీఫ్, రఘు, రాజేంద్రప్రసాద్, అశోక్, కోరం చంద్రమోహన్‌రెడ్డి, గణకులు గండు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ నాయకులు రమేష్ జన్మదిన వేడుకలు

నెక్కొండ, మే 8, ప్రభాతవార్త

మండల సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ జన్మదినం పూరష్కరించుకొని వారి నివాసంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివ కుమార్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,నాయకులు కారింగుల సురేష్ గౌడ్,దాసరి శ్రీనివాస్,మాజీ టౌన్ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,పొడిశెట్టి సత్యం,ఈదునూరి వెంకన్న,సూరిపల్లి సర్పంచ్



గడ్డం రజిత సురేష్,నెక్కొండ మండల తీళిళీ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు,ఈదునూరి దిలీప్,ఉప సర్పంచ్ గడుదుల రాజశేఖర్, కొయ్యడ శ్రీనివాస్,చేవ్వా రాజ్ కుమార్,పోలిశెట్టి చరణ్, మార్క వెంకటేష్,ఈదునూరి అనిల్, గండ్రకోటి నరేందర్, మాతంగి కిషోర్,గుగులోతు సురేందర్,అభి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

పశువులకు సకాలంలో టీకాలు వేయించాలి



చెన్నారావుపేట, మే 8, ప్రభాతవార్త

వ్యాదులు ప్రభలక ముందే పశువులకు సకాలంలో టీకాలు వేయించాలని పశువైద్యాధికారి డా. మంజిలాల్ అన్నారు. మండలంలోని అక్కలచెడ గ్రామంలో గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పశువులను పరీక్షించి అవసరమైన వాటికి టీకాలు అందించారు. అలాగే మరికొన్ని పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి దూడెలకు నట్టల మందు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంతో పాటు పశుపోషణ ఎంతో లాభదాయకమన్నారు. మనలాగానే మూగజీవాల సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు తూటి రమేష్, ఇస్లావత్ వీరు, తేజావత్ భద్రు, వీరునాయక్, రాజు, రవి, విజేందర్, వైద్య సిబ్బంది యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

మదీనా జమా మసీదు నూతన కమిటీ ఎన్నిక



చెన్నారావుపేట, మే 8, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామ ముస్లిం కులస్తులు కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎండి హుస్సేన్, అధ్యక్షులు రిటైర్డ్ ఎంప్లాయ్ ఎండి అంకుష్, ఉపాధ్యక్షులు ఎండి యాకుబ్ పాషా, (జీప్) ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా(చికెన్ సెంటర్), సహాయ కార్యదర్శి ఎండి రఫి, కోశాధికారి డాక్టర్ ఎండి షర్ఫుద్దీన్, కమిటీ సభ్యులుగా షాజహాన్ సాబీర్ హుస్సేన్ బాబు, పాషా రఫీ, అక్బర్, నజీరుద్దీన్ లను ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రిటైర్డ్ ఎంప్లాయ్ అంకుస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మసీదు కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు మసీదుకు సంబంధించిన మైనర్ రిపేర్లు గాని మసీదు ఆవరణలో ఒక రూము కట్టిస్తా మరియు పాత మసీదు కూలిపోయి శిథిలావస్థలో ఉన్న జాగాలో పునర్నిర్మాణం చేసి మరియు కాంపౌండ్ వాల్ నిర్మిస్తా అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

వధూవరులను ఆశీర్వదించిన పెద్ది దంపతులు

నెక్కొండ, మే 8, ప్రభాతవార్త



మండలానికి చెందిన డాక్టర్ ఘంట వెంకట రమణ రెడ్డి నళిని రెడ్డిల కుమార్తె నీతా రెడ్డి ప్రణయ్ కుమార్ రెడ్డి వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల తీళిళీ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,మాజీ సర్పంచ్ బొల్లెబోయిన విరస్వామి,మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు,సీతారాం పురం పార్టీ అధ్యక్షులు చేవ్వా రాజు,మాజీ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్,పోలిశెట్టి చరణ్,ఈదునూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



కాటారం రైతు వేదిక వద్ద ఉచిత పశు వైద్య శిబిరం

పశుసంరక్షణకు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

కాటారం,ప్రభాతవార్త

మండలంలోని కాటారం రైతు వేదిక వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భనిర్ధారణ లేని లేదా ఎదకు వచ్చిన పశువులకు గర్భధారణ చేసి, గర్భస్థ సమస్యలు ఉంటే వాటికి తగిన చికిత్స అందించారు.మేలు జాతి దూడల ప్రదర్శన, దూడలకు మురుపు మందులు, నట్టల నివారణ మందులు, దూడల పోషణ, పరిశుభ్రత, ఆడ దల ప్రత్యేక సంరక్షణ,



భవిష్యత్తులో పాలిచ్చే పశువుల ప్రాధాన్యతల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేశారు. ఆసక్తి చూపిన రైతులకు పశుగ్రాస విత్తనాల విత్తే విధానం, నీటి నిర్వహణ, కోత దశ, పశువులకు మేపలో ఎలా వాడాలో వివరించారు.వేసవికాలం కావడంతో పశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులకు సూచించారు. చల్లని తాగునీరు, నీడ, గాలి ప్రసరణ ఉన్న ప్రదేశాల్లో పశువులను కట్టి ఉంచాలన్నారు. ఎక్కువ ఎండా సమయంలో మేతకు లేదా రవాణాకు తీసుకెళ్లకూడదన్నారు. దూడలు, గర్భిణీ పశువులు, అధిక పాలిచ్చే పశువుల ప్రత్యేక సంరక్షణ గురించి వివరించారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి. రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. పశు వైద్య సిబ్బంది, పశు వైద్య సహాయకులు రాజశేఖర్, కిషన్, సుల్తానా బేగం, గోపాలమిత్ర శ్రీనివాస్, పశుమిత్ర నజీమా, కాటారం సర్పంచ్ పంతకాని సదవలి, వార్డు మెంబర్లు కొండపర్తి జ్యోతి రమేష్ (రవి), కొండ రాయమల్లు, మానేం రాజబాబు, కొర్ర శ్రీకాంత్, రైతులు, పశుపోషకులు హాజరయ్యారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యానికి మద్దతు ధర

రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి

సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య

మల్హర్ రావు, మే 8, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రుద్రారం, దుబ్బపేట గ్రామాలలో వరిధాన్య కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి తో కలిసి సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చంద్రగిరి సంపత్,భుక్య రవీందర్,కొండ రాజమ్మ,పి ఎ సి ఎస్ డైరెక్టర్ సంగెం రమేష్ ,మండల నాయకులు బడితల రాజయ్య,వేముల చంద్రమోళి,చంద్రగిరి అశోక్, సమ్మయ్య, సిఈఓ సంతోష్, రైతులు, హమాలీలు,పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాలలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు

పెండింగ్ పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్లు ఆన్లైన్ చేసుకోవాలి

భూపాలపల్లి టౌన్, మే 08, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న యస్.సి విద్యార్థిని, విద్యార్థులు 202425 !! 2526 విద్యా సంవత్సరానికి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరులో తలెత్తుతున్న సమస్యలకు ఆధార్ నంబరు బ్యాంక్ ఖాతాకు లింకు లేకపోవడం వలన కాలేజీలో పస్ట్ లెవెల్ వెరిఫికేషన్ పూర్తికానీ దరఖాస్తులు, ఇంకా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ ద్వారా ఫార్వార్డ్ చేయని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అట్టి పెండింగ్ దరఖాస్తులను ఈపాస్ పోర్టల్లో పూర్తి చేయాలని. విద్యార్థులు తమ ప్రస్తుత బ్యాంక్ ఖాతాలో ఆధార్ సీడింగ్ సమస్యలు ఎదుర్కొన్నట్లైతే, వారికి పోస్టాఫీస్ లో కొత్తగా పోస్టల్ అకౌంట్ ఓపెన్ చేయాలని పోస్టల్ అకౌంటు ఆధార్ తో లింకు అయిన తర్వాత, ఆ వివరాలు e-pass పోర్టల్లో ఆటోమేటిక్ గా అప్డేట్ అవుతాయి. కాబట్టి ఫీజు రీయింబర్స్మెంట్ కొరకు http://telanganaepass.cgg.gov.in లో ఆన్లైన్ నందు పెండింగ్ డాక్యుమెంట్స్ అప్డేట్ చేయగలరు. కళాశాలల యాజమాన్యాలకు తెలియజేయునది వివిద దశలలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను జిల్లా కార్యాలయమునకు http://telanganaepass.cgg.gov.in ఆన్లైన్ నందు త్వరగా ఫార్వార్డ్ చేయగలరు అని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఇందిరా తెలియజేశారు..

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇన్చార్జి ఏఈ శేఖర్ మల్హర్ రావు

మే 8, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల, మల్లారం మరియు పెద్దతుండ్ల సబ్ స్టేషన్ ల పరిధిలో గల అన్ని లీడర్స్ కు శనివారం ఉదయం 7 గంటల నుండి 10:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కొయ్యూరు ఇన్చార్జి ఎ ఈ శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొయ్యూరు నుండి 33కేవీ లైన్ పనులు మరియు చెట్లు నరికివేత జరుగుతున్నందున విద్యుత్తు అంతరాయం కలుగుతుంది అని తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించగలరని ఏఈ కోరారు.

కాళేశ్వర క్షేత్ర దర్శనానికి వెళ్తుండగా ప్రమాదం

కారును ఢీకొట్టిన ఇసుక లారీకుదురుపల్లి మూలమలుపు వద్ద ఘటన..

తల్లి, కుమారుడికి తీవ్ర గాయాలు

మహదేవపూర్, మే 8, ప్రభాతవార్త



పుణ్యక్షేత్రం కాళేశ్వరాన్ని దర్శించుకోవాలని ఆశగా బయలుదేరిన ఆ కుటుంబం ప్రయాణంలో ప్రమాదం ముంచుకొచ్చింది. మండల పరిధిలోని కుదురుపల్లి మూలమలుపు వద్ద శనివారం ఒక ఇసుక లారీ అదుపుతప్పి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న తల్లి, కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ పట్టణానికి చెందిన అనంతుల జితేందర్ తన తల్లి చంద్రకళతో కలిసి కారులో కాళేశ్వర క్షేత్ర దర్శనానికి బయలుదేరారు. వీరి వాహనం కుదురుపల్లి గ్రామ శివారులోని ప్రమాదకరమైన మూలమలుపు వద్దకు చేరుకోగానే, ఎదురుగా అతివేగంగా వస్తున్న ఒక ఇసుక లారీ అదుపుతప్పి వీరి కారును ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనం నుజ్జునుజ్జు కాగా, అందులో చిక్కుకున్న జితేందర్, చంద్రకళలను స్థానికులు ఎంతో శ్రమించి బయటకు తీశారు. క్షతగాత్రులను వెంటనే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వారిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కుదురుపల్లి మూలమలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

తాడిచెర్ల సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఇప్ప మొండయ్య

రైతు సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత

మల్హర్ రావు, మే 8, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ఇప్ప మొండయ్య శుక్రవారం సొసైటీ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం పాత పాలకవర్గాని తిరిగి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో గత పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో త్వరితగతన కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలకవర్గ సభ్యులు మరియు సొసైటీ సీఈవో సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

మరిపెడలో II నుండి ఇండ్ల గణన సర్వే

-తహశీల్దారు కృష్ణవేణి

మరిపెడ,మే8,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 నుండి మండలవ్యాప్తంగా ఇండ్లగణన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మరిపెడ తహశీల్దారు కృష్ణవేణి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మండలాన్ని మొత్తం 158బ్లాకులుగా విభజించి ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 87మంది ఎన్యుమరేటర్లు, 14మంది సూపర్వైజర్లు పాల్గొననున్నట్లు తెలిపారు. ఇండ్ల వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, ఇతర ప్రాథమిక వివరాలు సేకరించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. జనగణన ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు ఇప్పటికే సంబందిత అధికారులకు సూచనలు జారీచేసినట్లు తెలిపారు. సర్వే సమయంలో అధికారులు, ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించి తమ వివరాలను నమోదు చేయించుకోవాలని తెలిపారు.

విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

మరిపెడ,మే8,ప్రభాతవార్త:



మండలంలోని వీరారం గ్రామపంచాయతీ పరిధి బొత్తలతండా సమీపంలో శుక్రవారం విద్యుత్ఘాతానికి గురై పాడి ఆవు మృతిచెందిన విషాదకర సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం బొత్తలతండాకు చెందిన గిరిజన రైతు భూక్య మల్సూర్కు చెందిన పాడి ఆవు ప్రతి రోజు లాగే మేతకు వెళ్లిన క్రమంలో నేలపై తెగిపడి ఉన్న 11కేవి విద్యుత్ తీగ ప్రమాదవశాత్తు తాకడంతో అక్కడికక్కడే మృతిచెందింది. పాడి ఆవు మృతిచెందడంతో మల్సూర్ కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతం అయ్యారు. మృతిచెందిన ఆవు విలువ సుమారు 50వేలు ఉంటుందని తనకు తీవ్ర ఆర్థిక నష్టం జరిగిందని వాపోయాడు. ఈ సందర్భంగా సర్పంచ్ గుండె రాములు, ఉప సర్పంచ్ డిఎస్ రవి మాట్లాడుతూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వలనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత రైతును ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని నష్టపరిహారం అందించాలని కోరారు. అదేవిధంగా గ్రామ శివారులో తెగిపడిన విద్యుత్ తీగెలను వెంటనే మరామత్తు చేసి ప్రజల, పశువుల ప్రాణాలకు ముప్పులేకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్శాఖ అధికారులను డిమాండ్ చేశారు.

పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థికాభివృద్ధికి బలం





– జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

జనగామ, మే 8 ప్రభాతవార్త :

పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థికాభివృద్ధికి బలంఅని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు.శుక్రవారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పశుఆరోగ్య సంతానోత్పత్తి శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించి, దూడలు, గొర్రెలు, మేకలకు నులిపురుగుల నివారణ మందులు వేయించారు. అనంతరం ఖనిజ మిశ్రమాన్ని రైతులకు పంపిణీ చేశారు.ఈ శిబిరం ద్వారా పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించారు. ఇందులో భాగంగా మొత్తం 85పశువులకు గాను వైద్యసేవలు అందించగా, 40మంది రైతులు పాల్గొని ఈ సేవలను సద్వినియోగించుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ పశుసంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని,పశువుల ఆరోగ్యం బాగుంటేనే రైతుకు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు.రైతులు పశువులకు సమయానికి టీకాలు వేయించడం, పోషకాహారం అందించడం, పరిశుభ్రత పాటించడంవంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పశువుల్లో వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశు వైద్య అధికారులను సంప్రదించాలని కోరారు.అలాగే సంతానోత్పత్తి సేవలను సద్వినియోగం చేసుకొని, పాల ఉత్పత్తి, పశు సంపదను పెంచుకోవాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ అధికారి మురళీధర్ రావు, ఏడీలు, ఏవీహెచ్ ఘన్‌పూర్, తిమ్మంపేట, జనగామ, ఎంఏహెచ్‌ఓ ఘన్‌పూర్ (స్టేషన్), వీఏఎస్ మల్కాపూర్, పారావెట్స్, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేయాలి



దుగ్గొండి, మే 8, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యుడు నాగెల్లి కొమురయ్య అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శుక్రవారం అమరజీవి మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పార్టీకోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగెల్లి భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పక్షులపై అబ్బయ్యగౌడ్ “కరుణ”..!
- కుండనే తొట్టిగా మార్చి నీటి సరఫరా



రఘునాథపల్లి, మే 8 ప్రభాతవార్త :

మండుతున్న ఎండల్లో మూగజీవాల దాహార్తిని తీరుస్తూ రఘునాథపల్లి మండలంలోని కోడూరు గ్రామనికిచెందిన చాగంటి అబ్బయ్యగౌడ్ తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ఎండవేడికి పక్షులు అల్లాడిపోవడాన్ని గమనించిన ఆయన, వాటి ప్రాణాలు కాపాడాలని తక్షణమే నిర్ణయించుకున్నాడు. తనవృత్తిలో భాగంగా ఉపయోగించే కల్లు కుండను నేర్పుగా సగానికి పగలగొట్టి, దానిని ఒక నీళ్ల తొట్టిగా తీర్చిదిద్దాడు. తాను తాగడంకోసం తెచ్చుకున్న మంచినీళ్లను సైతం వెనుకాడకుండా ఆ పక్షులకోసం ఆ తొట్టిలో నింపాడు. స్వార్థం పెరిగిపోతున్న నేటి కాలంలో, ఒక సామాన్యుడు పక్షులపట్ల చూపిన ఈ అపారమైన ప్రేమ అందరినీ ఆకట్టుకుంటోంది. ఫోటోలో కనిపిస్తున్న విధంగా ఆయన పక్షుల కోసం నీటిని నింపుతున్న దృశ్యం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కేవలం మనుషులకే కాకుండా, ప్రకృతిలోని ప్రతీజీవికి బతికే హక్కుఉందని ఆయన చేతలతో నిరూపించారు. అబ్బయ్య గౌడ్ చేసిన ఈ చిన్న ప్రయత్నం ఎంతోమందికి స్ఫూర్తినిస్తూ, పర్యావరణ ప్రేమికుల మనసు గెలుచుకుంది. మూగజీవాల పట్ల ఆయన చూపిన ఈ నిస్వార్థమైన మానవత్వానికి ప్రస్తుతం సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారిన ఫుట్‌పాత్‌ల ఆక్రమణ..!

- పాదచారులు నడిచే పరిస్థితిలేక ఇబ్బందులు

- నోటీసులు జారీచేసిన జీపీ కార్యదర్శి

రఘునాథపల్లి, మే 8 ప్రభాతవార్త :

ఫుట్‌పాత్‌లు యదేచ్ఛగా ఆక్రమించి కొందరు వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తి పాదాచారులకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా శుక్రవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం నిర్ణయం మేరకు వ్యాపారులకు గ్రామపంచాయతీ కార్యదర్శి బాలకిషన్ నోటీసులు జారీ చేశారు. కంచనపల్లి రోడ్డు వైపు సీడ్స్ కంపెనీ కొత్తగా ప్రారంభంకావడంతో అటు వైపు భారీవాహనాల రాకపోకలు కొనసాగిస్తున్న దృష్ట్యా బస్టాండ్‌దగ్గర



అండర్‌పాస్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని నోటీసులో పేర్కొన్నారు. వారం రోజుల్లో ఫుట్ పాత్ లు ఆక్రమించిన వ్యాపారులు వారంరోజుల్లో ఖాళీ చేయాలని లేనిపక్షంలో గ్రామపంచాయతీ వాటిని తొలగించడం జరుగుతుందని అందులో పేర్కొన్నారు. విలేకరులతో పంచాయతీ సెక్రెటరీ బాలకిషన్ మాట్లాడుతూ వ్యాపారులు విచక్షణతో ఆలోచించి గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములై స్వచ్ఛందంగా ఫుట్‌పాత్‌లు ఖాళీచేసి సహకరించాలనికోరారు. ఈ విషయంలో ఎవరు కూడా రాజకీయాలు చేయకుండా అందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గం చిత్తశుద్ధితో ఈ పనిని పూర్తిచేసి ప్రజల మన్ననలు పొందాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇందులో గ్రామపంచాయతీ సిబ్బంది మహమ్మద్ అజ్మత్, నీలంవాసు, ఎస్.నాగేష్ పాల్గొన్నారు.

ఆచార్య వెంకటనారాయణకు ఘన సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, మే 8 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత అధ్యాపకుల సంఘం కార్యవర్గ సభ్యులు ఆచార్య కె.వెంకటనారాయణ, తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత అధ్యాపకుల సంఘం బాధ్యులు ఆచార్య కె.వెంకటనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత అధ్యాపకుల తరఫున ఆచార్య వెంకటనారాయణకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసి ఆయన నూతన బాధ్యతల్లో విశేష విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుర్తా అధ్యక్షులు ఆచార్య ఎ.సదానందం మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయస్థాయిలో మారుతున్న ఉపాధిఅవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీస్థాయిలలో ఇంగ్లీష్ మాధ్యమ పాఠ్యపుస్తకాల ప్రచురణకు తెలంగాణ తెలుగు అకాడమీ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆచార్య వెంకటనారాయణను కోరారు. ఆచార్య వెంకటనారాయణ నాయకత్వంలో తెలంగాణ



తెలుగు అకాడమీ మరిన్ని విద్యా,సాహిత్యరంగాలలో విశిష్ట కృషిచేసి అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకాన్ని కుర్తా కార్యవర్గ సభ్యులు వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వి.రవీందర్, ఆచార్య సమ్మయ్య, ఆచార్య ఈ.రామిరెడ్డి, ఆచార్య జి.వీరన్న, ఆచార్య కే.సుధాకర్, ఆచార్య ఎం. సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకసంఘం ఎన్నికలు నిర్వహించండి

ఎడ్యుకేషన్ కేయూ, మే 8 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి కి కాకతీయ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు కలిసి తమ సంఘానికి ఎన్నికల నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీ అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అసోసియేషన్ కు ఐదేళ్లుగా ఎన్నికలు నిర్వహించలేదని ఎన్నికలు నిర్వహణకి అడ్మినిస్ట్రేషన్ సహకరించాలని కోరగా వి.సీ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో పలువురు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. పీ.కరుణాకర్ రావు, డా.రంగారెడ్డి, డా.సాదు రాజేష్, డా.ఫిరోజ్ పాషా, డా.బి.సతీష్, డా.బిక్షపతి, డా.రవీందర్, డా.చంద్రశేఖర్, డా.నాగయ్య డా.శ్రీనివాస్, డా.సుచరిత పాల్, డా.శ్రీలత పాల్గొన్నారు.

కేయూ స్కిల్‌డిజైర్‌తో అవగాహన ఒప్పందం

ఎడ్యుకేషన్ కేయూ, మే 8 ప్రభాతవార్త :

విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా కాకతీయ విశ్వవిద్యాలయం ఫిబ్రవరి 2026లో స్కిల్‌డిజైర్ సంస్థతో అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుందని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అధ్యాపకులు, డీన్లు, కళాశాల ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్యాధారిత శిక్షణ కార్యక్రమాలు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఫుల్‌స్టాక్ జావా, డేటాసైన్స్, డిజిటల్ మార్కెటింగ్ వంటి కోర్సులతోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.అదనంగా ఎంఓఓ సీ ఎస్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, అలాగే టల్లి, మెడికల్ కోడింగ్, క్వాంటిటీ సర్వేయింగ్ వంటి వృత్తి నైపుణ్య కోర్సులు కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రెజెంటేషన్‌ను స్కిల్‌డిజైర్ డైరెక్టర్‌శ్రీకాంత్ అందించారు.

హిస్టరీ విభాగాధిపతిగా ఆచార్య మనోహర్



ఎడ్యుకేషన్ కేయూ, మే 8 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ విభాగాధిపతిగా ఆచార్య టి.మనోహర్‌ను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం రెండేళ్ల కాలపరిమితికి సంబంధించిన ఉత్తర్వులు జారీచేశారు. అనంతరం వైస్ ఛాన్సలర్ చేతులమీదుగా ఆ ఉత్తర్వులను ఆచార్య టి.మనోహర్ స్వీకరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య టి.మనోహర్‌ను అభినందించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

అక్షరమాలలో వెలిగిన ములుగు

జిల్లా అభివృద్ధి -ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సీతక్క



ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అధికారుల సమన్వయ కృషితో ములుగు జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా ఉత్తమ ర్యాంకులతో అక్షర మాలలో వెలిగి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలవడం గర్వకారణమన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు బోర్ఖడే హేమంత్ సహదేవరావు, వికాస్ మీనా పాల్గొన్నారు. అనంతరం పదో తరగతి పరీక్షల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిని ఉన్నతాధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. త్వరలోనే ప్రజా దర్బార్‌లో వచ్చిన ఫిర్యాదుల స్థితిగతులపై పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారిని నియమిస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కొత్త గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, కరెంటు, డ్రైనేజీ, తాగునీటి వంటి అత్యవసర మౌలిక వసతులకే నిధులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలలు, వసతి గృహాలు పునఃప్రారంభానికి ముందే మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, అటవీ ప్రాంత గ్రామాల్లో గిరిజనులకు కనీస సౌకర్యాల విషయంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు. అంతరించిపోతున్న వృక్ష జాతులు, పండ్ల మొక్కలతో ప్రత్యేక పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఇప్ప చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. మేడారం మహాజాతరలో మహిళా సంఘాలు చూపిన ప్రతిభను ప్రశంసించిన మంత్రి, రాబోయే గోదావరి పుష్కరాల్లో కూడా ప్రత్యేక స్టాల్స్ నిర్వహించేందుకు మహిళా సంఘాలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. డీఆర్‌డీఏ ద్వారా వారికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులను అప్రమత్తం చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు.పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన మంత్రి, ములుగు జిల్లాను అక్షర మాలలో వెలిగించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు ఉన్న మంచి కోర్సులను ఎంపిక చేసుకుని ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రజా దర్బార్, ప్రజావాణి కార్యక్రమాల్లో వచ్చే దరఖాస్తులపై ప్రతి మూడు రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల్లో పెండింగ్ ఫైళ్లను వెంటనే క్లియర్ చేసి సమయపాలనతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ, ఆర్డీవో వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన

మంత్రి సీతక్క

ప్రత్యేక ప్రజా దర్బార్‌లో మంత్రి సీతక్కకు వినతుల వెల్లువ.





ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త. గ్రామీణ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంత్రి సీత క్కస్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, అన్ని శాఖల అధికారులను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకొచ్చి సమస్యలను తక్షణమే పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం జగన్నపేట ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో జగన్నపేట, మదనపల్లి గ్రామాల ప్రజల నుంచి మంత్రి సీతక్కతో పాటు భోర్కడే హేమంత్ సహదేవరావు, వికాస్ మీనా దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ సమస్యలను అధికారులు నేరుగా ప్రజల వద్దకే వచ్చి పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, భూ సమస్యలు, గ్రామీణ రహదారులు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.రామప్ప-లక్నవరం గ్రావిటీ కెనాల్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ప్రస్తుతం ప్రాజెక్టు టెండర్ దశలో ఉందన్నారు. ప్రాజెక్టు పూర్తయిన అనంతరం రెండు పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పరిసర గ్రామాలకు కూడా ఈ సాగునీటి సౌకర్యాన్ని విస్తరించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల సభ్యులు అక్షరాస్యత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. చదువు ప్రతి ఒక్కరికి ఆత్మవిశ్వాసం, గౌరవం తీసుకువస్తుందని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డిఓ వెంకటేష్, జగన్నపేట, మదనపల్లి గ్రామాల సర్పంచులు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్, ఎంపీడీఓ పాల్గొన్నారు.

ములుగులో రెజ్లింగ్ సెంటర్ ప్రారంభం

ఒలింపిక్ లక్ష్యంగా ముందుకు సాగాలి : మంత్రి సీతక్క.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త. జగ్గన్నపేట ఆశ్రమ బాలికల పాఠశాలలో నిర్మన్ ఆర్గనైజేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన రెజ్లింగ్ సెంటర్‌ను శుక్రవారం రాత్రి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భోర్కడే హేమంత్ సహదేవరావు, వికాస్ మీనా పాల్గొన్నారు. సెంటర్‌లో శిక్షణ పొందుతున్న క్రీడాకారుల ప్రతిభను పరిశీలించిన మంత్రి సీతక్క వారి క్రమశిక్షణ, పట్టుదల, శిక్షణ పట్ల అంకితభావాన్ని అభినందించారు. భవిష్యత్తులో ములుగు జిల్లా నుంచి ఒలింపిక్ స్థాయికి ఎదిగి దేశానికి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభకు కొదవ లేదని, సరైన అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదుగుతారని మంత్రి పేర్కొన్నారు. క్రీడాకారులు సాధించిన విజయాల్లో కోచ్‌ల పాత్ర కీలకమని చెబుతూ కోచ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, స్థానిక ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, కోచ్‌లు, గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





ములుగు వార్త

పకడ్బందీగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సన్నద్ధం

అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ మహేందర్ జి



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త. ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి ఆదేశించారు.శుక్రవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి జిల్లా అధికారులతో కలిసి పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ఈ నెల 13 నుంచి 21వ తేదీ వరకు, ప్రాక్టికల్ పరీక్షలు 22 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, పోలీసు బందోబస్తు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, పోస్టల్ సేవలు తదితర మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ జనరల్ విభాగంలో 1,050 మంది, వోకేషనల్ విభాగంలో 39 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 227 మంది, వోకేషనల్ విభాగంలో 19 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో నాయిని వీరేందర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మే 10 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం.

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త. జనగణన-2027లో భాగంగా తొలి దశ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఈ నెల 11వ తేదీ నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. ప్రజలు మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు.జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో శుక్రవారం ఉదయం ములుగు కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించిన "జనగణన అవగాహన వాక్" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత సెల్‌ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ పూర్తి చేసుకోవచ్చన్నారు. నమోదు అనంతరం ప్రత్యేక యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని, ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీ చూపిస్తే సరిపోతుందని తెలిపారు.హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేటర్లు సుమారు 33 ప్రశ్నలు అడుగుతారని, ఇంట్లో మంచినీటి సౌకర్యం, కారు, టీవీ, సెల్‌ఫోన్ వంటి మౌలిక సదుపాయాలపై సమాచారం సేకరిస్తారని వివరించారు. ప్రజలు ఎటువంటి అపోహలకు గురికావద్దని, సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను సమాచార హక్కు చట్టం కింద కూడా ఎవరికీ అందజేయరని తెలిపారు.ఈ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్న ప్రధాన జనాభా గణనకు తొలి దశగా ఉంటుందని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాచారం అందించి సహకరించాలని కోరారు.జనగణనపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన వాక్ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్. మహేందర్ జి, ఆర్డీవో వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, సిబ్బంది, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

మూగజీవాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

వాహనాలు తీసే ముందు కింద పరిశీలించాలని

ప్రజలకు విజ్ఞప్తి

పసర ఎస్సై తాజుద్దీన్



గోవిందరావుపేట ప్రభాతవార్త ఎండాకాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ మూగజీవాలను రక్షించాలని సామాజిక సేవకులు, జంతు ప్రేమికులు పస్రా ఎస్సై తాజుద్దీన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా కుక్కలు, పిల్లులు వంటి మూగజీవాలు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు వాహనాల నీడలో, చెట్ల కింద ఎక్కువగా సేదతీరుతున్నాయని తెలిపారు.ఇళ్ల పరిసర ప్రాంతాల్లో, రోడ్ల పక్కన లేదా చెట్ల కింద వాహనాలు నిలిపిన తర్వాత వాటి కింద మూగజీవాలు ఆశ్రయం పొందుతున్న సందర్భాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే వాహనదారులు గమనించకుండా వాహనాలు స్టార్ట్ చేసి ముందుకు తీసుకెళ్లడం వల్ల అమాయక మూగజీవాలు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రతి ఒక్కరూ తమ వాహనాలను స్టార్ట్ చేసే ముందు లేదా కదిలించే ముందు వాహనం కింద, చుట్టుపక్కల ఏవైనా మూగ జీవాలు ఉన్నాయా లేదా అని తప్పని సరిగా పరిశీలించాలని కోరారు. అదేవిధంగా వేసవి కాలంలో ఇంటి ముందు లేదా కాలనీల్లో మూగజీవాల కోసం త్రాగునీరు, కొంత ఆహారం ఏర్పాటు చేయాలని సూచించారు. మూగజీవాలను రక్షించడం కేవలం జంతు ప్రేమికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి మనిషి సామాజిక బాధ్యతగా భావించాలని వారు పిలుపునిచ్చారు.

ఆదివాసి గర్జన ను విజయవంతం చేయండి

జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర.



ప్రభాతవార్త వాజేడు భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 24న వాజేడు మండలంలో జరిగే ఆదివాసి గర్జనను విజయవంతం చేయాలని శుక్రవారం వారం వాజేడు మండల గుమ్మడిదొడ్డి గ్రామంలో కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ. షెడ్యూల్ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ న్యాయ కళాశాల ఏర్పాటు చేస్తే ఆదివాసి యువత తమ చట్టాలు,జీవోలపై పట్టుసాధిస్తారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వలస గిరిజనేతరుల వల్ల ఆదివాసులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని,వలస గిరిజనేతరుల ఆగడాలను అరికట్టాలంటే ఆదివాసులు విద్యారంగంలో ముందుకు రావాలనీ అన్నారు,అలాగే తెలంగాణలో లంబాడిలు వలసలుగా వస్తూ మా ఉద్యోగ అవకాశాలు కూడా కొల్లగొడుతున్నారని,అలాగే మా అస్తిత్వాన్ని కూడా దెబ్బతీసే విధంగా లంబాడీలు వలసలుగా మెజార్టీ తెలంగాణలో పెంచుకుంటున్నారని అన్నారు మండిపడ్డారు.ఆదివాసుల రిజర్వేషన్ ఫలాలు,అస్తిత్వాన్ని కాపాడుకోవడంలో న్యాయ కళాశాల ఆదివాసులకు ఎంతో తోడ్పడుతుందని ఆయన తెలిపారు.లంబాడీలు ప్రక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర,ఒరిస్సా,ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో గిరిజనేతరులుగా ఉంటూ తెలంగాణలో ఎందుకు ఎస్టీ గా చెలామణి అవుతున్నారో ఈ బుద్ధి లేని రాష్ట్ర ప్రభుత్వం తేల్చి చెప్పాలన్నారు.గతంలో రాష్ట్రంలోని అతిపెద్ద ఆదివాసి నియోజకవర్గం భద్రాచలం నియోజకవర్గాన్ని గత ప్రభుత్వం చక్కల ముక్కలుగా విభజించి పాలించారని, భద్రాచలం పార్లమెంటును మహబూబాబాద్ కు రాజకీయ పలుకుబడితోనే బంజరుల చేతిలో పెట్టారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ సమస్యలన్నీ ఆదివాసి సమాజం ఎదుర్కోవాలంటే భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ,వాజేడు మండలంలో మే 24న గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జరగబోయే మహా గర్జన సదస్సుని విజయవంతం చేయాలని ఆదివాసి ప్రజానీకాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిఎస్పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్, మండల నాయకులు పద్దం సుధాకర్, కారం రాజబాబు, ఆదివాసి నాయకులు బోదేబోయిన సురేష్, రావిధర్, పభాకర్,సమ్మయ్య.తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆత్మ చైర్మన్ కర్ల అరు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 8: మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆత్మ చైర్మన్ కర్ల అరుణ మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, మరియు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అకాల వర్షంతో తడిసి నష్టపోయిన రైతుల ను పరామర్శించి భరోసా కల్పించారు. అకాల వర్షం వలన తడిసిన ధాన్యంను కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు .రైతులు ఆధైర్యపడవద్దని భరోసా కల్పించారు .అకాల వర్షాల నేపథ్యంలో టార్పాలిన్స్ , అందుబాటులో ఉంచుకొని ధాన్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ధాన్యం విక్రయాలకు ఎప్పటికప్పుడు వేగవంతంగా జరుగుతున్నాయని వరి కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్స్ , తూర్పాల మిషన్లు రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని రైతులకు ఒకేసారి 2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దే అని అన్నారు..సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయలు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.రైతు భరోసా ఎకరానికి 12000 రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని, అకాల వర్షాల వల్ల పంట నష్టపోతే పంట నష్టపరిహారం కూడా ప్రభుత్వము చెల్లించడానికి సిద్ధంగా ఉందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సునార్కని శ్రీను, కందుకూరి రతన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



మత్స్యకారుల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం

నూతన చైర్మన్ మోపిదేవి వెంకటేశ్వర్లు.



గోవిందరావుపేట ప్రభాతవార్త. మండలంలో నూతన మత్స్యశాఖ శుక్రవారం కొలువుదీరింది.9.మంది డైరెక్టర్ లుగా,చైర్మన్ గా మోపిదేవి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ, సొసైటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రతి సభ్యుడికి లబ్ధి చేకూరుస్తానని హామీ ఇచ్చారు. చేప పిల్లల పంపిణీ, సబ్సిడీలు, మార్కెటింగ్ సౌకర్యాలు పెంచి ఆదాయం రెట్టింపు చేసేలా కృషి చేస్తానని, సొసైటీ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, ప్రతి మూడు నెలలకోసారి లెక్కలు సభ్యుల ముందు చూపిస్తామని స్పష్టం చేశారు. సభ్యులందరి సహకారంతో వివాదాలకు తావులేకుండా సంఘాన్ని ఐక్యంగా నడుపుతామని అన్నారు. ఐక్యతే సంఘ అభివృద్ధికి పునాది అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పథకాలను సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచడమే తన బాధ్యతగా పేర్కొన్నారు. ఆధునిక పద్ధతుల్లో చేపల పెంపకంపై శిక్షణ ఇస్తామని, మార్కెటింగ్ సమస్యలు లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని బీమా, పెన్షన్ వంటి పథకాలను అర్హులందరికీ అందేలా చూస్తామని, మహిళా సభ్యులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరినీ కలుపుకొని సొసైటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మోపిదేవి వెంకటేశ్వర్లు తెలిపారు.

ఏటూర్‌నాగారం వార్త

బాల్య వివాహాలు సమాజానికి శాపం

బాలల సంరక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం.



ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త మంత్రి సీతక్కా బాల్య వివాహాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, బాలల సంరక్షణ చట్టాలపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని స్పష్టం మంత్రి సీతక్క స్పష్టం చేశారు.శుక్రవారం ములుగు జిల్లా కలెక్టరేట్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన గోడపత్రికలు, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి ఈపీ ప్రేమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమాజం సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా ఇప్పటికీ బాల్య వివాహాలు కొనసాగడం ఆందోళనకరమన్నారు. గతంలో సౌకర్యాలు లేని పరిస్థితుల్లో కూడా తల్లిదండ్రులు తమ కుమార్తెలను చదివించారని, ప్రస్తుతం ప్రభుత్వాలు బాలికల విద్య కోసం అనేక అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ కొంతమంది చిన్న వయస్సులోనే వివాహాలు జరిపించడం బాధాకరమని పేర్కొన్నారు.మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది బాల్య వివాహాలను అడ్డుకునే సమయంలో చాలామంది"చట్టం తెలియదు" అని చెబుతున్నారని, కానీ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండి చట్టబద్ధంగా వ్యవహరించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.ప్రజల భాగస్వామ్యంతోనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని, ములుగు జిల్లాను బాలలకు స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, బాలకార్మిక వ్యవస్థ నిషేధం, బాలలపై లైంగిక వేధింపుల నిరోధం, చట్టబద్ధమైన దత్తత విధానాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారులు ఆపదలో ఉన్నప్పుడు చైల్డ్ హెల్ప్‌లైన్ ద్వారా వెంటనే సమాచారం అందించాలని సూచించారు.బాలల పరిరక్షణ అంశాలపై రూపొందించిన గోడపత్రికలు, కరపత్రాలు ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా రూపొందించారని సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ ప్రచార సామాగ్రిని గ్రామస్థాయిలో విస్తృతంగా వినియోగించి బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస్ మీనా, అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ, ఆర్డీవో వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

చల్వాయిలో హనుమాన్ భక్తుల నగర సంకీర్తన

గోవిందరావుపేట ప్రభాతవార్త మండలంలోని చల్వాయి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు శుక్రవారం నగర సంకీర్తన నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు ఘనంగా జరిగాయి.అనంతరం 300 మందికి పైగా భక్తులు కాషాయ వస్త్రాలు ధరించి భజన మండలితో సంకీర్తన ప్రారంభించారు.జై శ్రీరామ్, జై హనుమాన్ నామస్మరణతో గ్రామ పురవీధులన్నీ మార్మోగాయి.మహిళలు, యువత, చిన్నారులు డప్పు వాయిద్యాలు, భజన కీర్తనలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామంలోని ప్రధాన కూడళ్లలో హనుమాన్ చాలీసా పారాయణం చేసి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. హనుమాన్ కమిటీ సభ్యులు బత్తిని వెంకట్, హరిప్రసాద్, మాట్లాడుతూ ఏటా హనుమాన్ జయంతికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.గ్రామంలో శాంతి, సౌభాగ్యం కలగాలని, యువతలో భక్తిభావం పెరగాలని ఈ సంకీర్తన లక్ష్యమని తెలిపారు.ఉదయం 9 గంటల వరకు సాగిన సంకీర్తన తిరిగి ఆలయం వద్దకు చేరుకుని మంగళహారతితో ముగిసింది.గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొని భక్తులను అభినందించారు.పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా బందోబస్తు నిర్వహించారు.హనుమాన్ భక్త సమాజం సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నీరుకుళ్ళ నుండి పోలారంకు పోయేదెట్లా

..మూడేళ్లుగా ముందుకు సాగని రోడ్డు పనులు
..ఇబ్బందులు పడుతున్న బాటసారులు..
త్వరగా పూర్తి చేయాలని వేడు కుంటున్న రైతులు
(ఆత్మకూరు ప్రభాతవార్త మే 8)



ఏళ్ల గడుస్తున్న రోడ్డు పనులు ముందుకు సాగక పోవడంతో రైతులు ప్రయాణికులు అనేక ఇబ్బందులకు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ నుంచి పోలారం వరకు నిర్మాణంలో ఉన్న రహదారి అర్ధాంతరంగా ఆగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో హంగు ఆర్భాటాల మధ్య ఈ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థానాలు చేసినట్లుగా పనులు సాగటం లేదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధికి కీలకమవుతుందని అనుకున్న ఈ రహదారి ప్రస్తుతం ప్రజలకు శాపంగా మారిందని స్థానికులుమండిపడుతున్నారు. ఈ పనులను దక్కించుకున్న గుత్తేదారు 2023లో పనులు ప్రారంభించి కంకర పోసి వదిలేశాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం 18 నెలల్లో పనులు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటికీ పనులు పూర్తికాకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రస్తుతం ఆ రహదారిపై ప్రయాణం చేయడం ప్రజలకు నరకయాతనగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనుల కోసం పొదాచారులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో వెళ్లే వారు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండాకాలంలో దుమ్ము దూసుక ఎపోతుండగా, వర్షాకాలంలో బురదమయంగా మారి ప్రయాణం కష్టంగా మారుతోందని చెబుతున్నారు. పంటలను మార్కెట్‌కు తరలించే సమయంలో రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాలకులు రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రైతుల , ప్రజల కు రోడ్డు సౌకర్యం కల్పించాలని నిరుకుల్ల, పెంచికలపేట, తదితర గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులను అధికారులను ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు

రైతు మాట్లాడుతూ

మూడేళ్ల క్రితం రోడ్డు పనులు ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు పూర్తి కాలేదు. కంకర పోసి వదిలేయడంతో ప్రతి రోజు ఇబ్బందులు పడుతున్నాం. ఎడ్లబండిపై పంట పొలాలకు వెళ్లాలంటే ఎద్దులు కూడా నడవలేని పరిస్థితి ఉందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు అదుపుతప్పి కిందపడి గాయపడిన ఘటనలు చాలానే జరిగాయనీ పలువురు వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలి

విద్యార్థులకు వల

వేట మొదలు పెట్టిన ప్రయివేట్ విద్యా సంస్థలు
రాయితీల పేరుతో ఉక్కిరిబిక్కిరి విసిగిస్తూ వెంటాడుతున్న వైనం
పిల్లలను స్కూళ్లలో చేర్పిస్తేనే కొలువు..
ప్రయివేటు టీచర్లపై అడ్మిషన్ల కత్తి జీతాల కోసం టీచర్లకు టార్గెట్లు
(పరకాల ప్రభాత వార్త)

ప్రయివేటు విద్యాసంస్థలు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు వల వేస్తున్నాయి. గత నెల నుంచే ఎల్ కేజీ, నర్సరీ తరగతులకు అడ్మిషన్ల కోసం టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు లక్ష్యాలను నిర్దేశించారు. దీంతో టీచర్లు ఇంటింటికీ తిరిగి అడ్మిషన్ల కోసం వెంట పడుతున్నారు. పాఠశాల టీచర్స్ ప్రతినిధులు ఏకంగా గ్రామాల్లో మధ్యవర్తులను పెట్టుకుని, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పాఠశాల గురించి వివరిస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యనభ్యసించిన విద్యార్థుల తల్లిదండ్రుల నెంబర్లు సేకరించి మొబైల్ ఫోన్లకు ఎస్ఎంఎస్ లు, ఫోన్లు చేస్తూ విసిగిస్తూ వెంటాడుతున్నారు

రాయితీల పేరుతో బుట్టలో వేసుకునే ప్రయత్నాలు

విద్యార్థుల స్థాయిని బట్టి అడ్మిషన్లు సేకరిస్తున్నారు. కుటుంబం ఆర్థిక పరిపుష్టత లేకపోయినా పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసైనా మంచి కాలేజీలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులు యోచిస్తున్నారు. దీనిని క్యాష్ చేసుకునేందుకు ప్రయివేటు పాఠశాల నిర్వాహకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. విద్యార్థులను ఎలాగైనా తమ పాఠశాలలో చేర్చుకునేందుకు ఇంటింటా ఫోన్, ఎస్ఎంఎస్ ద్వారా అప్పుడే ప్రచారం మొదలు పెట్టారు. బుట్టలోవేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. తమ పాఠశాలలో ఉత్తమ బోధనతో పాటు ఫలానా ప్రత్యేకతలు ఉన్నాయని, చేరితే రాయితీలు ఇస్తామని ఊదరగొట్టేస్తున్నారు. విద్యార్థుల చిరునామా, ఫోన్ నెంబర్లను ప్రయివేటు సంస్థల ప్రతినిధులు, ఆయా పాఠశాలల నుంచి ఇప్పటికే సేకరించారు. విద్యార్థి " మార్కులు, కుటుంబ ఆర్థిక స్థోమతను తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రయివేటు విద్యాసంస్థల ప్రతినిధులు స్థానికంగా నియమించుకున్న మధ్యవర్తుల ద్వారా నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళుతున్నారు. తమ కళాశాలలో చేర్చితే ఫీజు రాయితీ ఇస్తామని, సౌకర్యాలు కల్పిస్తామని, పలు పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామని, ఆలస్యం చేస్తే సీట్లు దొరకవని ఉపన్యాసిస్తున్నారు

ఉపాధ్యాయులతో తల్లిదండ్రులకు గాలం

మరో వైపు ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం.. కొన్ని స్కూళ్లలో ఏడాదికి కేవలం రూ.10 నెలలు మాత్రమే జీతాలు చెల్లించి చేతులు దులుపుకొంటున్నారు. కాదు, కూడదంటే ఉద్యోగాలు వదిలేయాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. 2 నెలలపాటు జీతాలు అందక కుటుంబాలను నడపటానికి టీచర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సెలవుల్లో సైతం కొత్త అడ్మిషన్ల వేటలో పడాల్సిందే. అనుకున్న టార్గెట్ సాధించాల్సిందే.

చెప్పేది ఒకటి! చూపించేది మరొకటి!

స్కూళ్ల ప్రత్యేకతలను గ్రాఫిక్స్ లో చూపించడంతో పేరెంట్స్ ఆకర్షణకు లోనవుతున్నారు. డైలీ టెస్ట్ లు,ప్రతి రోజూ స్టడీ అవర్స్, కంప్యూటర్, లైబ్రరీ, ల్యాబ్, ప్రతి పండుగ సెలబ్రేషన్, ఆటపాటలతో పాటు కరాటే, కల్చరల్ ప్రోగ్రాం అంటూ స్టాఫ్ పేరెంట్స్ కు వివరిస్తున్నారు. స్టూడెంట్స్ స్కూళ్లలో చేర్పించుకొని అడ్మిషన్ ఫీజు కట్టించుకునే వరకూ కేవలం స్కూల్ ఫీజు మాత్రమే చెబుతారు. ఫీజు చెల్లించిన తర్వాత బస్సు ఫీజు, యూనిఫామ్, బుక్స్ ఫీజు అంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలు ఆన్లైన్లో ఫిక్స్ చేసిన ఫీజులని చెబుతున్నారు. దీంతో పిల్లలను చేర్చిన టీచర్ల పై పేరెంట్స్ ఒత్తిళ్లు పెరుగుతుండడంతో మరిన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులపై మండల విద్యాశాఖ దృష్టి పెట్టి టీచర్లపై వేధింపులు నిరోధించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ ప్రయివేట్ విద్యాసంస్థల నుంచి అధికారులకు అందుతున్న ముడుపుల వల్లే చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి

విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్లు తొలగింపు

కాజీపేట్ మండల్ మే8(ప్రభాతవార్త

)పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47 డివిజన్ లో గత రెండు రోజులుగా కొనసాగుతున్న గాలిదుమారం కారణంగా విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు పడుతూ కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో 47వ డివిజన్ శాంతినగర్ కాలనీలో చెట్ల తొలగింపు పనులు చేపట్టారు.స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తెలుసుకున్న స్థానిక 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల.విజయ్ కుమార్ వెంటనే స్పందించి కాజీపేట విద్యుత్ శాఖ ఏఈ చందులాల్ కి ఫోన్ ద్వారా సమాచారం అందించారు.రానున్న రోజుల్లో తీవ్రమైన ఎండలు గాలివానల కారణంగా ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్న చెట్లను తక్షణమే తొలగించి ప్రజలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు ఉదయం 8,30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శాంతినగర్ కాలనీలో ప్రత్యేక చెట్ల తొలగింపు,కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యుత్ తీగలకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలను ఇంటింటికీ వెళ్లి సిబ్బంది తొలగించారు.ఈ,కార్యక్రమాన్ని,సందెల.విజయ్ కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సందెల.విజయ్ కుమార్ మాట్లాడుతూ,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,47వ డివిజన్‌లో ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఫోర్ మెన్ అలీ భాయ్,లైన్ ఇన్స్పెక్టర్,సుధాకర్ రెడ్డి, లైన్మెన్ రాము,వారి,సిబ్బంది,కాలనీవాసులు సోను, విజయ్, ప్రభాకర్, బాసు, రియాజ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



ధాన్యం తడవకుండా ముందసు చర్యలు తీసుకోవాలి

ఆత్మకూరు ప్రభాతవార్త మే 8



హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామ పరిధిలో కొనసాగు తున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులు ఆర బోసిన ధాన్యం వర్షాలకు తడవకుండా రైతులు ముందస్తు చర్యలు చేపట్టాలని నీరుకుళ్ళ జి పి ఓ సంపూర్ణ చారి సూచించారు. శుక్రవారం ఉదయం నీరుకుళ్ళ లో ఉన్న ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆరబోసిన వరి, ముక్కల ధాన్యాలపై టార్పాలిన్లు, కవర్లు అందు బాటులో ఉంచి ధాన్యాన్ని తడవకుండా సురక్షితంగా ఉంచాలని తగు సూచనలు చేశారు. అకాల వర్షాల కారణంగా రైతులు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రైతులు పాల్గొన్నారు

ధర్మసాగర్‌లో సమ్మర్ క్యాంప్ నిర్వహణ

ధర్మసాగర్ మే 8 (ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రంలోని పి ఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ క్యాంప్ ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనుంది.ఈ సమ్మర్ క్యాంప్‌కు ఆ పాఠశాలలో చదివే విద్యార్థులతో పాటు ధర్మసాగర్ ప్రాంతంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు హాజరుకావచ్చని పేర్కొన్నారు. క్యాంప్‌లో పాల్గొనే విద్యార్థులకు స్నాక్స్ అందించబడతాయని తెలిపారు.క్యాంప్‌లో సంగీతం, యోగా, పెయింటింగ్, డ్రాయింగ్, కుట్టు పని వంటి శిక్షణలతో పాటు వివిధ ఆటలు నిర్వహించబడతాయని, విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు ఉపాధ్యాయ బృందం వెల్లడించింది.వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం కోరారు

కమలాపూర్ పీఎం శ్రీ మోడల్ స్కూల్‌లో II నుంచి
వేసవి శిబిరాలు క్రీడలు, సంగీతం, డ్రాయింగ్‌లో శిక్ష

కమలాపూర్: ప్రభాతవార్త.



కమలాపూర్: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా కమలాపూర్ పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఈనెల 11 నుంచి 25 వరకు వేసవి శిబిరాలను నిర్వహించనున్నారు. రోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ శిబిరాల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులు పాల్గొనవచ్చు. పీఎం శ్రీ స్కూల్ విద్యార్థులతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇతర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఇందులో చేరేందుకు అవకాశం ఉందని మండల విద్యాధికారి శ్రీధర్ తెలిపారు.సుమారు 100 మంది విద్యార్థులతో నిర్వహించే ఈ శిబిరాల్లో క్రీడలు, సంగీతం, నృత్యం, డ్రాయింగ్ వంటి అదనపు నైపుణ్యాలను నివుణులచేత నేర్పించనున్నారు. చదువుతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకత, క్రీడా స్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యమని ఎంఈఓ పేర్కొన్నారు.ఈ వేసవి శిబిరాలకు కమలాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారు. శిబిరాలను జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు తెలిపారు

ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగనివ్వం

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ఇల్లంద మార్కెట్‌ను కలెక్టర్‌తో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే

ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం

వర్ధన్నపేట/మే 08 ప్రభాత వార్త

వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారదా తో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. మార్కెట్‌లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను వారు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు రైతులతో నేరుగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న



సమస్యలను, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

అధికారులకు కీలక ఆదేశాలు

ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా మార్కెట్‌లో రైతులకు అవసరమైన కనీస వసతులు తాగునీరు, నీడ, టార్పాలిన్లు, బస్తాలు, తూకం యంత్రాలు వంటివి నిరంతరం అందుబాటులో ఉంచాలని , అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోని , తూకం పూర్తయిన తర్వాత రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

రైతు సంక్షేమమే లక్ష్యం

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని భరోసా ఇచ్చారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని, రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. రైతుల కష్టానికి తగిన గౌరవం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని రైతులకు ప్రతి అడుగులోనూ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, టి.పి.సీ.సీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, సర్పంచులు చిటూరి రాజు, లక్ష్మీ నారాయణ, వ్యవసాయ శాఖ అధికారిణి సురేఖ, జడ్పీసీఈవో రామిరెడ్డి, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

వరంగల్ సిటి మే8 ప్రభాతవార్త



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల వారోత్సవాల లో భాగంగా ఫోర్ట్ వరంగల్ పశు ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు,లేగ దూడలకు ఏలిక పాముల మందులు అందించడంతో పాటు రైతులకు 75!! సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేశారు. అదేవిధంగా పశు వ్యాధులు,లేగ దూడల పోషణ,పశుగ్రాసాల పెంపకం,వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.జిల్లాలోని 13 మండలాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించగా,మొత్తం 685 పశువులకు గర్భకోశ చికిత్సలు,222 లేగ దూడలకు ఏలిక పాముల మందులు,మినరల్ మిక్సర్ పంపిణీ చేయడంతో పాటు 490 కేజీల పశుగ్రాస విత్తనాలు అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా 407 మంది రైతులు లబ్ధి పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోర్ట్ వరంగల్ రెండు డివిజన్ల మాజీ కౌన్సిలర్లు,జిల్లా పశు వైద్య,పశు సంవర్ధక శాఖాధికారి డా. బాలకృష్ణ, డా. రవీంద్ర,డా.కిరణ్ కుమార్,డా.ధూన్సీ,డా. రాధిక,వ్యవసాయ శాఖ అధికారులు,డిపార్ట్‌మెంట్ సిబ్బంది,గోపాలమిత్రలు పాల్గొన్నారు.

కొమ్మాల, విశ్వనాధపురం, అనంతరం గ్రామాలలో

ఈ జి ఎస్ పనుల వేతనదారులను పెంచాలి

గీసుగొండ ఎంపీడీవో వి. కృష్ణవేణి

గీసుగొండ ప్రభాతవార్త.



మండలంలో ఎంపీడీవో వి.కృష్ణవేణి అనంతారం, కొమ్మాల, విశ్వనాధపురం గ్రామాలలో జరుగుచున్న ఈజీఎస్ పనులు (కమ్యూనిటి పాండ్) విజిట్ చేశారు.ప్రస్తుతం ఉపాధి హామీ పీక్ సీజన్ నందు ఎక్కువ సంఖ్య లో వేతన దారులు ఎండ తీవ్రత ఎక్కువగా లేని సమయంలో పనులకు హాజరు కావాలని ఎన్ ఎం ఎం ఎస్ లో రెండు ఫోటోల హాజరు తప్పక ఉండాలని, కోలతల మేరకు పనులు చేసి రూ. 307/ పొందే విధంగా చూసుకోవాలని తెలిపారు. డిమాండ్ పెట్టి కూడా పనికి రాకుండా ఉన్న వారందరిని పనులకు తీసుకురావాలని వేతన దారులకు తెలిపారు.గత నెల ఏప్రిల్ 24 తేది వరకు పని చేసిన డబ్బులు కూడా అందరికి చెల్లించబడినవని వారికీ తెలిపారు. సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు పని ప్రదేశ సౌకర్యాలు తప్పక కల్పించాలని తగిన సూచనలు ఇచ్చారు. పనులకు హాజరయిన వేతన దారులందరికి ఆరటి పండ్లను అందజేశారు. మాస్టర్ల నందు హాజరు తనిఖీ చేసారు.ఈ విజిటి లో ఈ జి ఎస్ ఏ పి ఓ చంద్రకాంత్, టి ఏ సత్యనారాయణ సింగ్, ఎన్ఎంలు, కొమ్మాల, విశ్వనాధపురం సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో వైభవంగా కట్టమైసమ్మ ప్రతిష్ట

ప్రత్యేక పూజలు నిర్వహించిన

ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

వర్ధన్నపేట/మే 08 ప్రభాత వార్త

ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న కట్టమైసమ్మ అమ్మవారి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా, ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. సీడీఎఫ్ మున్సిపల్ నిధులు రూ. 4.99 లక్షలతో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టారు , భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో



ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ స్తంభాలను, విద్యుత్ దీపాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆలయ పరిసరాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం వల్ల రాత్రి వేళల్లో భక్తులకు దర్శనం సులభతరం అవుతుందని తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల సహకారంతో వర్ధన్నపేటను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు, ఎంమున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి , మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణిరాజేందర్ , కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, నునావత్ కమ్లీకీమా నాయక్, మలోత్ దేవేందర్, తిరుపెల్లి వాణికుమారస్వామి , మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,పి.ఏ.సి.ఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా,మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, పోశాల వెంకన్న, ఈగ దామోదర్, బాబులాల్, రామకృష్ణ తదితరులు.



పశువుల అక్రమ రవాణా నివారణపై అవగాహన ప్లెక్సీ ఏర్పాటు

గీసుగొండ పోలీస్ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండలంలోని కొమ్మాల పశువుల సంతలోపశువులను అక్రమంగా రవాణా చేయడం, అధిక సంఖ్యలో లోడ్ చేయడం, సరైన పత్రాలు లేకుండా తరలించడం, జంతువుల పట్ల క్రూరంగా వ్యవహరించడం చట్టరీత్యా నేరమని ప్రజలకు "కాప్ "అధికారులు తెలియచేశారు. ఈరోజు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గీసుగొండ ఎస్ హెచ్ ఓ డి . విశ్వేశ్వర్ కొమ్మాల అంగడిలో "పశువుల అక్రమ రవాణా నివారణ" అవగాహన కల్పించే ప్లెక్సీ ఏర్పాటు చేసి పశువుల అమ్మక కొనుగోలు దారులకు ఈ క్రింది ముఖ్యమైన సూచనలు అందించారు.పశువుల రవాణాకు సంబంధిత అనుమతి పత్రాలు కలిగి ఉండాలి. వాహనాలలో పశువులను అధిక సంఖ్యలో లోడ్ చేయరాదు. పశువులకు ఆహారం, నీరు, తగిన స్థలం కల్పించాలి. జంతువులపై క్రూరత్వం ప్రదర్శించినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడునని అక్రమ పశువుల రవాణా గమనించి నట్లయితే ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలనిజంతు సంరక్షణ చట్టాలు రవాణా నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని గీసుగొండ సీఐ హెచ్చరించడం జరిగింది.

వంచనగిరి ఆదర్శ పాఠశాలలో

మే II నుండి 25 వరకు సమ్మర్ క్యాంపు నిర్వహణ

ప్రిన్సిపల్ బయ్య సునీత

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుకొండ వంచనగిరి పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు సమ్మర్ క్యాంపు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ భయ్య సునీత తెలిపారు. ప్రతిరోజు ఉదయము ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు కంప్యూటర్,డ్యాన్స్,సంగీతము,మార్షల్ ఆర్ట్స్ తదితర అంశాల పైన ప్రత్యేక శిక్షణనివ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి,ఆత్మవిశ్వాసాన్ని కల్పించడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి ఈ సమ్మర్ క్యాంపు నిర్వహణ తరగతులు దోహదపడుతాయని ప్రభుత్వము చేపట్టిన ఈ సదావకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని ప్రిన్సిపల్ విజ్ఞప్తి చేశారు.

కోనా రెడ్డి చెరువు కట్ట మైసమ్మను

దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట/మే 08 ప్రభాత వార్త



వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలోని కోనా రెడ్డి చెరువు కట్టపై నూతనంగా ప్రతిష్టించిన కట్ట మైసమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ మైసమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.వర్ధన్నపేట ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం , వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

జనగణన ప్రతీ పౌరుడి బాధ్యత- జనగణనపై " అవగాహన వాక్

- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగణన ప్రతీపౌరుడి బాధ్యతని, సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది అని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. జనగణనపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను శుక్రవారం ఉదయం ఐడిఓసీ కార్యాలయం నుంచి నెహ్రూపార్క్ వరకు జనగణన "అవగాహన వాక్ " ను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, జనగామ మునిసిపల్ ఛైర్‌పర్సన్ కడకంచి బాలమణి, డీసీపీ బి.రాజమహేంద్ర నాయక్ హాజరై జనగణన "అవగాహన వాక్" ను జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయగణన విధానం మే 10వరకు జరుగుతుందని, ఈ స్వీయగణనలో ఇప్పటివరకు ఐదువేల మంది నమోదు చేసుకున్నారని, ఈ స్వీయ నమోదుశాతాన్ని మరింతగా పెంచాలని, అందరూ ఈస్వీయగణనలో నమోదు చేసుకోవాలని కోరారు. అలగే మే 11వ తేదీ నుంచి ఇళ్లగణన ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఇందులో మొత్తం 34ప్రశ్నలు ఉంటాయని, ఈ వివరాలు అంతా కూడా గోప్యంగా ఉంటుందని, అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, ప్రజలు ఎటువంటి భయపడాల్సిన అవసరం లేదని, దీనికి సంబంధించిన సహాయకేంద్రం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం మునిసిపల్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీకుటుంబం సరైన వివరాలు అందించి జనగణన విజయవంతానికి సహకరించాలని కోరారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. దేశ అభివృద్ధికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతోఅవసరమని, "మన సమాచారం - మన భవిష్యత్తు" అనే భావనతో ప్రతి ఒక్కరూ జనగణన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డీఏఓ అంబికా సోనీ, ఉద్యానవన శాఖ అధికారి రవికాంత్, వైద్యశాఖ అధికారి మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఇతర వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఐడిఓసీ సిబ్బంది, యువత, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



జనగామ టౌన్, మే 8 ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధ్యక్షతన మే 2026 ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 13 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరగనున్నాయన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 12పరీక్ష కేంద్రాల్లో 2338 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 1259మంది రెండవ సంవత్సరం విద్యార్థులతో కలిపి మొత్తం 3597మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని వెల్లడించారు. ఈ మేరకు 12మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 12మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు ఇద్దరు అదనపు చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఇద్దరు కస్టోడియన్లు, ఒకరు ఫ్లయింగ్ స్క్వాడ్, ఒకరు సిట్టింగ్ స్క్వాడ్ ను నియమించామన్నారు. నిర్దేశించిన మూడు మార్గాల ద్వారా ప్రశ్నపత్రాలను ఆయాపరీక్ష కేంద్రాలకు పటిష్ట భద్రత నడుమ చేరవేయాలన్నారు. ఆయాపరీక్షా కేంద్రాల్లో నిఘా నేత్రాలను (సీసీకెమెరాలు) సరిచూసుకోవాలన్నారు. విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అధికసంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పరీక్షలురాసే విద్యార్థుల ద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా దివ్యాంగ విద్యార్థులకు స్క్రైబ్ సౌకర్యాన్ని కల్పించాలని, అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించాలని, ప్రతి కేంద్రంలో ర్యాంప్ వసతి, తదితర మౌళిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. ప్రతీ పరీక్షకేంద్రం వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్ష కేంద్రాలకు సమీపంలోగల జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, పరీక్షలు రాసే విద్యార్థులను పూర్తిగా తనిఖీచేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. విద్యార్థులు, ఏమైనా సందేహాలు ఉంటే టెలీ మానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416లో సంప్రదించాలని, తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ సమన్వయ సమావేశంలో డీఐఈఓ జితేందర్‌రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ జనగామ పట్టణ - మండల కమిటీ ఎన్నిక

జనగామ టౌన్, మే 8 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మండలం, పట్టణ కమిటీలకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యవర్గాన్ని వెంటనే నియమించాలని ఇచ్చిన ఆదేశానుసారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ పట్టణ - మండల నూతన కమిటీని ఎన్నుకు న్నారు.

- జనగామ పట్టణ నూతన కమిటీ..:

జనగామ కాంగ్రెస్‌పార్టీ పట్టణ కమిటీ ఉపాధ్యక్షులుగా తోట సత్యం, నోముల రాజు, కడమంచి రమేష్, మోర్తాల రమేష్, గండి దేవయ్య, మంగసత్యం, ప్రధాన కార్యదర్శులుగా గాదెపాక రాంచంద్రం, సిద్దం శివకుమార్, సలేంద్ర మల్లేశ్, ఎండి.ఖాదర్ షరీఫ్, ఏల జనార్దన్, కార్యదర్శులుగా ఉడుగుల నర్సింగరావు, వంగ యుగంధర్, ఎండి.బాబా, పాముకుంట్ల మధుకర్, పాము నర్సింగరావు, ఎర్ర జోసెఫ్, ఎండి.నయీం రజాక్, లింగాల అనిల్‌కుమార్, ఎగ్గిడి పర్శరాములు, గాదె వెంకటేశ్వర్లు, బేజాడి కేశవులు, కందాడి సంజీవరెడ్డి, వంగపెల్లి శ్యామ్, ఎండి.జబ్బార్ మియా, కోశాధికారిగా పన్నీరు శ్రీనివాస్, అధికార ప్రతినిధులుగా బాల్దె మల్లేశం, చెంచారపు భరత్‌రెడ్డి, ప్రచార కార్యదర్శులుగా గంధమల్ల కమలాకర్, జిల్లెల్ల విక్రమ్, గుమ్మడవెల్లి సత్యనారాయణ, భైరగోని రఘు, పట్టణ సోషల్‌మీడియా ఇన్‌చార్జిగా వేమళ్ల సురేష్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఏదునూరి యాదగిరి, ఎండి.సలీం, గంగారపు కిషన్, జక్కుల రేణుక, ఆసిఫ్ మోసిన్, ఉప్పరి మమత, ఎండి.గౌస్‌బాబా, గూడెపు విజయ, దిగోజు రాజు, జాయ సుల్తానా, అరుగుల శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.

- జనగామ మండల నూతన కమిటీ..:

జనగామ కాంగ్రెస్ పార్టీ మండల నూతన ఉపాధ్యక్షులుగా సాదం మధుసూదన్, భైరగోని చంద్రం, పిడుగు సుదర్శన్, కాల్నె ఉప్పలయ్య, మచ్చకుమార్, ప్రధాన కార్యదర్శులుగా తుపాకుల రాములు, బాల మైసయ్య, బనుక ప్రభాకర్, సంకటి యాదగిరి, సూదగాని కృష్ణ, ఆవుల వెంకటరమణ, కార్యదర్శులుగా చల్లగొండ నరేందర్‌రెడ్డి, తొట్టె నరేందర్, గుగులోతు జగన్నాథ్, కందాల చంద్రశేఖర్, చామకూర చిరంజీవులు, గంగుల మహేష్, చింతల అనిల్‌రెడ్డి, ఎండి.ఇబ్రహీం, బోడ కోమలత, ఈదులకంటి ఐలయ్య, దండెబోయిన ధర్మేందర్, తాండ్ర శ్యామల, జెరిపోతుల మహేందర్, కోశాధికారిగా కునుసోతు నర్సింహా, అధికార ప్రతినిధులుగా ఉడుత నరేష్, యాసారపు కృష్ణంరాజు, కార్యవర్గ సభ్యులుగా కటిక ఐలయ్య, చేగూర్ మల్లయ్య, రాగుల అశోక్, తేజావత్ రాంచంద్రం, తుపాకుల చంద్రమౌళి, పిడుగు రమేష్, కొలనుపాక క్రిష్ణ, కలకుంట్ల శ్యాంకుమార్, మడిపెల్లి బాబు, చంటి యాదగిరి లను ఎన్నుకున్నారు.



జనగామ వార

జిల్లాలో రైస్ ప్రొక్యూర్మెంట్ సమస్యలపై వినతి



జనగామ, మే 8 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలో నెలకొన్న రైస్ ప్రొక్యూర్మెంట్ సమస్యలపై శుక్రవారం వినతిపత్రం సమర్పించినట్లు జనగామ జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా సమస్యలపై పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, సివిల్ సప్లయ్స్ కమిషనర్‌లను కలిసి జనగామ జిల్లాలో నెలకొని ఉన్న రైస్ ప్రొక్యూర్మెంట్ సమస్యలపై వినతిపత్రం అందచేయగా ఈసందర్భంగా వారు సమస్యలను సానుకూలంగా స్వీకరించి తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వివరించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సోమవారం నుంచి ధాన్యం దిగుమతులను నిలిపివేయాలనే నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది వెంకట్‌నారాయణగౌడ్, గాదె శ్రీనివాస్, జొన్నల సోమేశ్వర్, మాశెట్టి అశోక్, మర్యాల లక్ష్మణ్, పెండ్లి దిలీప్‌రెడ్డి, శివన్న, నర్సయ్య, రమేష్, కృష్ణమూర్తి, మాధవరెడ్డి, రాజేష్, సంతోష్, రమేష్, అమీన్ పాల్గొన్నారు.

హనుమాన్ దీక్షా మాలదారుల పాదయాత్ర



తరిగొప్పుల, మే 8 ప్రభాతవార్త :

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాల్లో కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం ఒకటి. ఆలయ ప్రత్యేకతలో హనుమాన్‌దీక్ష, మాలదారులు దీక్షను కఠిన నియమాలు పాటిస్తూ దీక్షావిరమణ చేస్తూ ఉంటారు. మాల విరమణ చేయాలంటే, అంజన్న భక్తులు కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరి స్వామివారిని దర్శించుకుని మాలవిరమణ చేస్తారు. దీనిలో భాగంగా తరిగొప్పుల మండలపరిధిలోని నరసాపూర్ గ్రామానికి చెందిన హనుమాన్ దీక్ష చేబట్టిన స్వాములు శుక్రవారం కాలినడకన పాదయాత్రగా కొండగట్టుకు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ, లోక కళ్యాణార్థమై కొండగట్టు ఆంజనేయ స్వామివారి ఆశీస్సులు పొందడానికి పాదయాత్రగా బయలుదేరడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో దీక్షాదారులు కావటిరాజు, ఆలేటి కుమార్, ఆలేటి సాంబరాజు, నీల వెంకటేష్, కన్నెస్వామి గౌతమ్ పాదయాత్రగా బయలుదేరారు.

పీఎంశ్రీ టీజీఎంఎస్ బచ్చన్నపేటలో సమ్మర్‌క్యాంప్

బచ్చన్నపేట, మే 8 ప్రభాతవార్త :

బచ్చన్నపేటలోని పీఎంశ్రీ టీజీఎంఎస్ పాఠశాలలో విద్యార్థులకోసం ప్రత్యేక సమ్మర్‌క్యాంప్ నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.భారతిదేవి తెలిపారు. ఈ సమ్మర్‌క్యాంప్ ఈనెల 11వతేదీ నుంచి 25వ తేదీవరకు 15రోజులపాటు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రమే ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. పరిమితంగా వందమంది విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉంటుందని క్యాంప్‌లో టైలరింగ్, డ్రాయింగ్, కథావేదిక, సంగీతం, శాస్త్రీయనృత్యం, వ్యక్తిత్వ వికాసం, గణిత మోడలింగ్, సైన్స్ ప్రయోగాలు, క్విజ్ పోటీలు, చెస్, ఇండోర్ గేమ్స్, క్రీడలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు అల్పాహారంకూడా అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను వెలికితీసుకుని నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఈ సమ్మర్‌క్యాంప్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

కాకతీయుల నాటి శివాలయం కూల్చివేతపై విచారణ జరపాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, మే 8, ప్రభాతవార్త



కాకతీయులు నిర్మించిన శివాలయ దేవాలయం కూల్చివేతపై వెంటనే విచారణ జరపాలని కూల్చివేసిన వారిపై చట్టవరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ శతాబ్దంలో కాకతీయ చక్రవర్తి గణపతి దేవుని కాలంలో నిర్మించిన చారిత్రాత్మక శివాలయాన్ని వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేయడం దారుణం, అవమానకరమన్నారు. స్కూల్ నిర్మాణం పేరుతో పురావస్తుశాఖ పరిధిలోని కాకతీయుల నాటి వారసత్వ సంపదను ధ్వంసం చేయడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హస్తం ఉందన్నారు. వీరు దీనికి సంపూర్ణ బాధ్యత వహించాలన్నారు. సైనిక్ స్కూల్ ప్రతిపాదన వచ్చినప్పుడు కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, ఆర్కిటెక్ట్, దేవాదాయ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్, ఫారెస్ట్ శాఖలతో సమీక్ష జరిపామన్నారు. మట్టి కోట మధ్యలో ఉన్న శివాలయం 100 పురావస్తు శాఖ ఆస్తి. కాకతీయ కట్టడాలను టచ్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. స్కూల్ నిర్మాణం ముసుగులో అర్ధరాత్రి శివాలయాన్ని వెయ్యి ముక్కలు చేసి, రెండు గజాల లోతు తవ్వారు. చరిత్రకారుల ప్రకారం మట్టి కోట రక్షణలో ఉన్న ఈ శివాలయంలో లంకె బిందెలు, బంగారం నిలువలు ఉన్నాయి. గుప్తనిధుల కోసమే ఈ దురాశ అన్నారు. నర్సంపేటలో కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యే మాధవ రెడ్డి కాంట్రాక్టర్. శ్రీమాత కన్స్‌ట్రక్షన్స్ పేరుతో బినామీ టెండర్లు వేసి దోపిడీ చేస్తున్నారు. 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న మాధవ రెడ్డికి అశోక్ నగర్ శివాలయం గురించి తెలియదా అని ప్రశ్నించారు.శివాలయ విధ్వంసంపై ఇప్పటివరకు కాంట్రాక్టర్ మీద, అధికారుల మీద క్రిమినల్ కేసులు ఎందుకు నమోదు కాలేదు? ఎమ్మెల్యే అనుమతి లేకుండా నర్సంపేటలో పిటిషన్ కూడా తీసుకోవడం లేదన్నారు. శివాలయ విధ్వంసంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలన్నారు. దోచుకున్న సంపద మొత్తం రికవరీ చేసి, శివాలయాన్ని పునర్నిర్మించాలి.బాధ్యులైన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. దీనిపై హైకోర్టును ఆశ్రయిస్తున్నామన్నారు. ఢిల్లీలోని పర్యాటకశాఖ కేంద్ర కార్యాలయం, తెలంగాణ సీఎస్, ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు, డీజీపీకి, చీఫ్ సెక్రటరీకి, గవర్నర్‌కి బీఆర్ఎస్ పార్టీ తరఫున అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేస్తున్నామన్నారు. కాకతీయులు పాకాల, లక్నవరం, రామప్ప చెరువులు కట్టి ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేశారన్నారు. వరంగల్ కోట నుండి అశోక్‌నగర్ శివాలయం వరకు అండర్‌గ్రౌండ్ సొరంగ మార్గం ఉన్న చారిత్రక వాస్తవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చాలని చూస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి శివాలయం పునర్నిర్మించకుంటే, రేపు అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో బీఆర్ఎస్ పార్టీనే శివాలయాన్ని పునర్నిర్మిస్తుందన్నారు. గోదావరి జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అయినట్టే, శివుని ఆశీర్వాదంతో న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్ , పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, పట్టణ పార్టీ ప్రచార కార్యదర్శి, కంటెస్టెడ్ కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు మానుకోవాలి

నర్సంపేట, మే 8, ప్రభాతవార్త



ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు మానుకోవాలని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొద్ది రోజుల కిందట ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో పురాతనమైన శిథిలావస్థకు వచ్చిన ఆలయం కూల్చి వేసినట్టుగా పత్రికల్లో వచ్చిన వార్తకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద స్పందించి వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు.. అక్కడ ఇంటిగ్రేటెడ్ స్కూల్ కడుతున్న నేపథ్యంలో కాంట్రాక్టర్ చెట్లను, భూమిని చదను చేస్తున్న క్రమంలో పొదల మధ్యలో చాలా మేరకు కూలిపోయి శిథిలావస్థలో శివాలయం ఉండగా అట్టి కాంట్రాక్టర్ జేసీబి సహాయంతో ఆలయానికి అనుకుని ఉన్న చెట్లను తొలగించే సమయంలో శిథిలావస్థలో ఉన్న ఆలయ గోడలు కొంత మేర పక్కకు జరగడం జరిగింది అని తెలిపారు.. అట్టి ఆలయం ప్రభుత్వ భూమిలో ఉండగా పురావస్తు శాఖ రికార్డులో లేనందున వెంటనే ఎమ్మెల్యే కలెక్టర్ గారు పురావస్తు శాఖ అధికారులను పిలిపించి ఆలయాన్ని పురావస్తు శాఖ పరిధిలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. అదే ప్రదేశంలో అద్భుతంగా శివాలయాన్ని నిర్మించి పక్కనే,సరస్వతీ దేవి ఆలయాన్ని, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను కూడా నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అయిన కూడా అభివృద్ధి పనులను రాజకీయం చేస్తూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని,కొంత మంది బిజెపి నాయకులు తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి దేవుళ్లను అడ్డుపెట్టుకొని తప్పుడు రాజకీయాలకు చేస్తున్నారని అన్నారు.. మొన్నటికి మొన్న శవ రాజకీయాలకు తెరలేపారని, బిఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించి.. అల్లర్లు సృష్టించే రాజకీయాలను మానుకోవాలని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ కార్యదర్శి చిప్ప నాగ,ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్,యూత్ కాంగ్రెస్ నాయకులు ములకల మణిశ్వర్,మెర్గు కిరణ్,నాడెం కన్నా,వేద ప్రకాష్,భూక్యా గణేష్,దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

గన్ పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రం చేయండి

నల్లబెల్లి, మే 8, ప్రభాతవార్త



జనాభా లెక్కలతో పాటు కులజనగణన చేపట్టాలనీ గన్ పార్క్ వద్ద జరుగు ధర్నా జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి కార్యదర్శి చీకటి ప్రకాష్ కోరారు. శుక్రవారం నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులాల జనాభా లెక్కలు తీస్తామనీ పార్లమెంటు సాక్షిగా రాజ్ నాథ్ సింగ్, మోడీ ప్రభుత్వం కూడా 2026లో చేపట్టబోయే జనాభా లెక్కలతో కలిపి కుల జనగణన చేపడతామనీ చెప్పి మళ్ళీ కేవలం జనాభా లెక్కలు మాత్రమే తీసే విధంగా సర్వే ఫార్మ్ తయారు చేశారనీ బీసీ కులజనగణనకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా హైదరాబాద్ గన్ పార్క్ వద్ద జరుగు అఖిలపక్ష బీసీ సంఘాల నిరసన ధర్నాను జయప్రదం చేయాలన్నారు. రిజర్వేషన్లు అడగని అగ్రవర్ణాలకు ఎటువంటి లెక్కలు తీయకుండానే 2019 లోనే 103వ రాజ్యాంగ సవరణ చేసి మరీ 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన మోడీ ప్రభుత్వం, మెజారిటీ హిందు లైన్ బీసీలకు కులజనగణన చేసి దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వడానికి మోడీ బీజేపీ ప్రభుత్వానికి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. బీజేపీ ప్రభుత్వం, పార్టీ, నిత్యం హిందువులంతా బంధువులంటూ , 60శాతం ఉన్న బీసీలకు ఎందుకు మాటా ఇవ్వటం లేదన్నారు. బీసీలను అన్ని రంగాల్లో అణిచేస్తూ మెజారిటీ హిందూ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదన్నారు.బీజెపి మోడీ ప్రభుత్వం బీసీల వ్యతిరేక వైఖరికి నిరసనగా ఈనెల 10 ఆదివారం 10 గంటల నుంచి హైదరాబాద్‌లో జరిగే బీసీలంతా పాల్గొని నిరసన తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడియాల క్రాంతి కుమార్, కొనకటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట వార్త

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఖానాపురం, మే 8, ప్రభాతవార్త

మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ ఆధ్వర్యంలో చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేటు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఆంజనేయులు, వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ వేజెల్ల కిషన్ రావు, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, గొడుగు యాకన్న, సిద్ది సత్యనారాయణ, ఎస్కే నాగుల్,మీరా బోదాస్, ఐలయ్య, ఆబోతు ఐలయ్య, ఓర్సు నాగయ్య, ఉడుగుల రాజు యాదవ్, ముద్దంగుల సంపత్, మారబోయిన ఐలయ్య, సూర సారయ్య, దేవేందర్, సూర ఆరోగ్యం, ఓర్సు యాకన్న, రాజు, రవి, దున్నపోతుల ఎల్ల స్వామి, మరేంకన్న ఎస్కే రజాక్ ,వల్లపుయాకాంతం, గుర్రం సది, నేరెళ్ల విష్ణు, ఆబోతు రాజు, ఓర్సు పరశురాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలి



నర్సంపేట, మే 8, ప్రభాతవార్త

మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక సాధికారత సాధించినప్పుడే ఆయా కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని కళాభారతి మహిళా పొదుపు సంఘం అధ్యక్షురాలు లింగాల శ్రీదేవి అన్నారు. శుక్రవారం నెహ్రూ నగర్‌లో ఉదయం కళాభారతి మహిళా పొదుపు పరస్పర సహాయక సహకార సంఘం పరిమిత అధ్యక్షులు కొత్త సింధూర 32వ వార్షిక మహాసభలో మాట్లాడుతూ 1990 సంవత్సరంలో సంఘ స్థాపికులు మూల స్తంభకులు కీర్తిశేషులు మామిడి రామారెడ్డి గురించి వివరిస్తూ పొదుపు మార్గంలో ప్రతి సభ్యురాలు మంచి ఆరోగ్యంతో పొదుపులు బకాయిలు సంఘం నియమ నిబంధనలకు లోబడి క్రమశిక్షణ పాటిస్తూ సంఘం, మీ కుటుంబా అభివృద్ధికి తోడ్పడుతూ పాలకవర్గానికి సహకరించాలని కోరారు.చెడు సమాజం నుండి రక్షింపబడాలని ప్రతి మహిళ సమాజంలో జరుగుతున్న అన్యాయంలో మహిళలు ఎలా చైతన్యం కావాలి, వారి ఆడపిల్లలకు ఎలా మంచి మార్గాలు నేర్పాలి సెల్ఫోను తాళం నెంబరు, తల్లిదండ్రులకు తెలిసి ఉండాలని, వారి నడవడిక పూర్తిగా గమనిస్తూ పిల్లల్ని కాపాడుకోవాలన్నారు. ప్రతి తల్లి పూర్తి ఆరోగ్యంతో అన్ని మంచి పదార్థాలు తిని ఆరోగ్యంగా పొదుపుతో కుటుంబాలు అభివృద్ధిగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాజీపేట అనిత, పాలకవర్గం ఆవుల విజయలక్ష్మి, బండారి అనిత, మైస వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, మే 8, ప్రభాతవార్త

ఖాదర్‌పేట గ్రామంలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెంతల రాజు తండ్రి తిరుపతి మృతిచెందారు. పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మొగిళి వెంకటరెడ్డి,మంద యాకయ్యగౌడ్,బూర సంధ్యా మహేందర్, చాపల మధూకర్, పెండ్లి రాజేందర్, బూర రాజేందర్, మేడిద లక్ష్మణ్, రవి, చెంచు నాగరాజు, అరిగెల కుమారస్వామి, పూస కర్ణాకర్, కొనకటి అంజిరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పాలన

పిఎసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు

చేపట్టిన కుంభం క్రాంతి కుమార్ రెడ్డి

చిట్యాల, మే 8 ప్రభాతవార్త:



పిఎసిఎస్ పరిధిలోని రైతులకు, ప్రజలకు ఏ లాంటి ఇబ్బందులు తలెత్తకుండా సుపరిపాలనను అందించడం జరుగుతుందని పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి అన్నారు . ఈ మేరకు పిఎసిఎస్ చైర్మన్ గా ఆయన శుక్రవారం తిరిగి బాధ్యతలు చేపట్టారు. కోర్టు తీర్పు ఇచ్చిన అనుమతుల మేరకు , కోర్టు తీర్పును గౌరవిస్తూ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పాలకవర్గం గతంలో మాదిరిగానే పి ఎస్ సి ఎస్ అభివృద్ధి కోసం తనతోపాటు కలిసి రావాలని క్రాంతి కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ గా ఏరుకొండ గణపతి, డైరెక్టర్లుగా పో రెడ్డి సుదర్శన్ రెడ్డి, గుర్రం మహేందర్, పాకాల వనమాల వీరారెడ్డి, అజ్మీర రాజు నాయక్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పులి విజేందర్ రెడ్డి, పిన్నింటి విజేందర్ రెడ్డి, దొడ్ల కోటేశ్వర్, గంగాధరి స్వప్న, ఆరేపల్లి మల్లేశ్వరి, కొండ్ర రాజయ్య లు బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని సింగిల్ విండో (పీఏసీఎస్) చైర్మన్‌గా మరోసారి కుంభం క్రాంతికుమార్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా ఏరుకొండ గణపతి బాధ్యతలు చేపట్టారు. కోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం పాలకవర్గం తిరిగి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. 2025 ఫిబ్రవరి 14తో సింగిల్ విండో కమిటీ పదవీకాలం ముగియగా, ప్రభుత్వం మొదట ఆరు నెలలు పదవీకాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం 2025 ఆగస్టు 14న మరోసారి ఆరు నెలల పొడిగింపు ఇచ్చింది. అయితే మధ్యలోనే 2025 డిసెంబర్ 19న పాలకవర్గాన్ని తొలగిస్తూ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు చైర్మన్లు కోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తిరిగి పాలకవర్గం బాధ్యతలు చేపట్టింది. ఈ సందర్భంగా డైరెక్టర్లుగా పోరెడ్డి సుదర్శన్ రెడ్డి, గుర్రం మహేందర్, పాకాల వనమాల వీరారెడ్డి, అజ్మీరా రాజు నాయక్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పులి విజేందర్ రెడ్డి, పిన్నింటి విజేందర్ రెడ్డి, దొడ్ల కోటేశ్వర్, గంగాధరి స్వప్న, ఆరేపల్లి మల్లీశ్వరి, కొండ్ర రాజయ్యలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి మాట్లాడుతూ,"మరికొన్ని రోజులు ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం ఆనందంగా ఉంది. కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

కొత్తపల్లిలో ధాన్యం కొనుగోలు

కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎస్ఆర్



గణపురం, మే 8, ప్రభాత వార్త

గణపురం రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన కొనుగోలు కేంద్రంల్లోనే విక్రయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం శివారు కొత్తపల్లిలో చైతన్య వివో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వం నిర్దేశించిన కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని విక్రయించుకోవాలని తద్వారా మద్దతు ధర రూ 2389 లతో పాటు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ 500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందని వారు తెలిపారు.రైతులు ధాన్యంలో తాలు,తేమ శాతం లేకుండా చూసుకోవాలన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు లేకుండా ఉంటుందని తెలిపారు. సేకరించిన ధాన్యాన్ని వెంటనే తూకంవేసి రైతులకు ట్రక్ షీట్ అందించాలని, కేటాయించిన మిల్లులకు ఎగుమతి చేయాలని, మిల్లు యాజమాన్యాలు కోతలు విధించకుండా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ అడ్లూరి రాజేశ్వర్ రావు,ఆర్ ఐ దేవేందర్,సొసైటీ చైర్మన్ కన్నేబోయిన కుమార్ యాదవ్,స్థానిక సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రేపాక రాజేందర్ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ,ఇంచార్జీ ఏపిఎం ఇమామ్,డిపిఎం చౌహన్, చైతన్య గ్రామైక్య సంఘం సభ్యులు దిండు అనిత, మాదాసు లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి టౌన్, మే 08, ప్రభాతవార్త:



స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. 2027 జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నందున, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల https://se.census.gov.in వెబ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుండే సులభంగా స్వీయ గణన చేసుకోవచ్చని తెలిపారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చని, నచ్చిన భాషను ఎన్నుకోవచ్చని తెలిపారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన స్వీయ గణన కార్యక్రమం ఆన్లైన్ ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని పేర్కొన్నారు.జనగణన ప్రక్రియలో భాగంగా ముందుగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి జనగణన నిర్వహిస్తారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు.దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, అన్ని ప్రాంతాలకు సమాన వనరుల పంపిణీకి జనగణన కీలకమని కలెక్టర్ తెలిపారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారు కూడా తమ ప్రస్తుత నివాసం నుండే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు.జనగణన సందర్భంగా అందరూ తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు. ఈ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, జనాభా లెక్కలకు మాత్రమే ఉపయోగించబడతాయని స్పష్టం చేశారు. కుటుంబానికి ఒక ప్రత్యేక ఎన్యుమరేషన్ ఐడి ఇవ్వబడుతుందని, దీని ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు.జిల్లా ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొని, జిల్లా మరియు దేశ అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షి ంచారు.

జిల్లా డిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన వసంత కుమారి

భూపాలపల్లి టౌన్, మే 08, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతనంగా డిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన వసంత కుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందచేశారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్ఓ వసంత కుమారికి శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా పనిచే యాలని ఆకాంక్షి ంచారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు .డిఆర్ఓ వసంత కుమారి జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు...

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

లక్ష్మారెడ్డిపల్లిలో పాడి గేదెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

గణపురం, మే 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి గేదెలకు నట్టల నివారణ మందులు వేసిన గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్ ఇట్టి కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మామిడాల శరత్ బాబు పాడి గేదెల యజమాని భోజ విజేందర్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన సర్పంచ్

గణపురం, మే 8, ప్రభాత వార్త



గణపురం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని!! 12వ వార్డు సమీపంలో చర్చి ముందు నుండి చేపట్టనున్న నూతన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్ జేసీబీ వద్ద కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ వార్డు సభ్యులు కోడెపాక అనిల్, మండ అశోక్, గడ్డం హనుమంతు, నాయకులు చోటే మియా,గుర్రం తిరుపతి గౌడ్, సురేష్ గౌడ్, సైదులు, గ్రామపంచాయతీ సిబ్బంది శ్రీపతి సాంబయ్య,సాంబయ్య పాల్గొన్నారు.

పశు సంపదను పెంచుకోవాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

పశు గర్భకోశ వ్యాధుల నిర్ధారణ శిబిరం ప్రారంభం

చిట్యాల, మే 8 ప్రభాతవార్త :



ప్రజా పాలన ప్రభుత్వ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని చల్లదరిగ పశు వైద్య శాల, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో గర్భకోశ వ్యాధుల నిర్ధారణ , చూడీ పరీక్షల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న 75 శాతం రాయితీ పై గడ్డి గింజలు, మినరల్ మిక్స్ చర్ పౌడర్ లను రైతులకు అందించారు. కృత్రిమ గర్భధారణ వలన పుట్టిన దూడలను పరిశీలించారు. జిల్లా పశువైద్య ,పశు సంవర్ధక అధికారి డాక్టర్ అసోడ కుమారస్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వెంకన్న ,చిట్యాల మండల పశువైద్య అధికారి డాక్టర్ అజయ్ అప్పని , సర్పంచ్ జంపయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, యువజన సంఘం నాయకుడు అల్లం రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక విద్య వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్

మహబూబాబాద్ టౌన్,మే8,ప్రభాతవార్త:

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక విద్య వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యవారోత్సవాల్లో భాగంగా 1వ రోజు మైనర్ రిపేర్లు, సమ్మర్‌క్యాంపుల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలల్లో క్యాంపుల ఏర్పాటు, రెండవ రోజు పదవ తరగతి, ఇంటర్మీడియెట్ రీమెడియన్ క్యాంపుల నిర్వహణ, ప్రతి సబ్జెక్టు వారీగా నిపుణుల చేత బోధనలు, మూడువ రోజు సర్పంచ్‌లతో పాఠశాల విద్యా కార్యక్రమాలపై



వర్క్‌షాప్, నాల్గవ రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం, ర్యాలీలు, ఐదవ రోజు గ్రంథాలయ దినోత్సవం, పుస్తక ప్రదర్శనలు, ఉత్తమ పాఠకుల గుర్తింపు, పుస్తకాల పంపిణి శిభిరాలు, ఆరవ రోజు హస్తకళలు, సాంస్కృతిక దినోత్సవ కార్యక్రమాలు, చిత్రలేఖనం, ఏడవ రోజు విద్య విజయోత్సవ దినోత్సవం, విద్యలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పీఎం శ్రీ పాఠశాలల్లో ఉన్న విధంగా ప్రతి పాఠశాలలో క్రమశిక్షణ పట్టుదల ప్రతి సబ్జెక్టుపై నాలెడ్జితో కూడిన నూతన టెక్నాలజి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, ఇంటర్మీడియెట్ అధికారి మదర్, విద్యాశాఖ ప్లానింగ్ ఏసీజీ అధికారులు, శ్రీరాములు, అప్పారావు, పూర్ణచందర్, సంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సెన్సస్-2027నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్,మే8,ప్రభాతవార్త:

రాష్ట్రంలో నిర్వహించనున్న సెన్సస్ 2027 కర్యాక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ భారతి హోలీకేరి తెలిపారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ జనగణనకు సంబందించిన పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. డెటా నమోదు విషయంలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సాంకేతిక సహాయం అవసరమైన వారికి తగిన సహకారం అందించాలని సూచించారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల నియామక ప్రక్రియను పూర్తిచేసి వారికి సమగ్ర శిక్షణ అందించాలన్నారు. మహబూబాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సెన్సస్ 2027ఏర్పాట్లను విస్తృతస్థాయిలో చేపట్టామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. డేటా ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. సిపిఓ శ్రీనివాస రావు, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

బయ్యారం,మే8,ప్రభాతవార్త:



రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కోయగూడెం సర్పంచ్ లింగానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లి మొక్కజోన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కేంద్ర నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి చొరవతో ఏజెన్సీ ప్రాంత రైతులు పండించిన మొక్కజోన్నను బయ్యారం ఏఎంసి గోడౌన్‌లకు తరలించేలా చర్యలు వేగవంతం చేస్తున్నారని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులందరికి గిట్టుబాటు ధర వచ్చేలా ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోంది రాంబాబు, వార్డు సభ్యులు వీరు, రైతులు సోమన్న, సూర్నపాక బాషా, పగిడిపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ

చిన్నగూడూరు,మే8,ప్రభాతవార్త:



మండలంలోని జయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 11 నుండి 25వరకు వేసవి శిబిరం నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీ తెలిపారు. విద్యార్థులకు సృజనాత్మకత, నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా సంగీతం, యోగా, పెయింటింగ్, ఆర్ట్, డ్రాయింగ్, నృత్యం, బ్యూటీ కోర్సు, క్రీడలు, కంప్యూటర్ శిక్షణ తదితర అంశాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు క్యాంపు కొనసాగుతుందన్నారు. పాఠశాల విద్యార్థులతో పాటుగా ఇతర పాఠశాలల విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్యాంపుకు పంపించాలని ప్రధానోపాధ్యాయురాలు కోరారు.

బయ్యారంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన సర్పంచ్

బయ్యారం,మే8,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలోని మెయిన్‌రోడ్డు నుండి పెట్రోల్ బంకు వరకు రోడ్డు ప్రక్కన ఉన్న చెత్త చెదారం, చెట్లను జేసీబీతో తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను సర్పంచ్ గుగులోతు శాంతి కిషన్‌నాయక్ శుక్రవారం పరిశీలించారు. బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా అధికారుల దృష్టికి తీసుకెళ్తూ నీటి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్యంపై దృష్టి పెడుతున్నామన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమం పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీ

వ్యక్తికి తీవ్ర గాయాలు

బయ్యారం,ప్రభాత వార్త,



మే 8.బయ్యారం మండలం సత్యనారాయణపురం అలిగేరు బ్రిడ్జి వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.మహబూబాబాద్ నుండి ఇల్లందు వైపు బైక్ పై వెళుతున్న కారేపల్లి గ్రామానికి చెందిన చాట్ల సంపత్ (36)ను బయ్యారం వైపు నుండి వస్తున్న ఐస్ క్రీమ్ బండి బలంగా ఢీ కొట్టింది.రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఈ సంఘటనలో సంపత్ కు కుడికాలు తొడ వద్ద ఫ్రాక్చర్ అయిందని స్థానికులు తెలిపారు.తీవ్ర రక్తస్రావాన్ని గమనించిన స్థానికులు 108 కు కాల్ చేయగా బయ్యారం 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శ్రీను,పైలెట్ అశోక్ వెంటనే ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకొని గాయపడిన వ్యక్తికి ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కు తరలించిన్నట్లు వారు తెలిపారు.

మాజీ సర్పంచ్ బిక్యానాయక్‌కు సత్యవతిరాథోడ్ నివాళి

మరిపెడ,మే8,ప్రభాతవార్త:

మండలంలోని రెఖ్యతండాకు చెందిన విద్యుత్ శాఖ ఎస్.ఈ మల్సూర్ తండ్రి నీలికుర్తి మాజీ సర్పంచ్ బానోత్ బీక్యానాయక్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ శుక్రవారం బీక్యానాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెఖ్యతండా బానోత్ పార్వతి మనోహర్, నీలికుర్తి సర్పంచ్ గౌతమ్, మాజీ సర్పంచ్ శ్రీను, బోడ శ్రీనునాయక్, ఎట్ల శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

కేరళం అదనపు డీజీపిగా లక్ష్మణ్‌నాయక్

బయ్యారం,మే8,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండలానికి చెందిన ఐపీఎస్ అధికారి గుగులోతు లక్ష్మణ్‌నాయక్ అరుదైన గౌరవం పొందారు. 1997ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన గుగులోతు లక్ష్మణ్‌నాయక్ కేరళం రాష్ట్ర అడిషనల్ డీజీపిగా పదోన్నతి పొందిన సందర్భంగా బయ్యారం మండలానికి చెందిన పీఆర్టియు మండల నాయకులు గుగులోతు రామారావు, సర్పంచ్ పండునాయక్, భూక్య రమేష్‌రాథోడ్, రవికుమార్, తరుణ్‌లు అదనపు డీజీపీ లక్ష్మణ్‌నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు. తన విది నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అత్యున్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. తమ ప్రాంతానికి చెందిన వ్యక్తి పొరుగు రాష్ట్రంలో ఉన్నత పదవి చెప్పట్టడంపై హర్షం వ్యక్తం చేశారు.

ప్రజల్లో అవగాహన ద్వారా తలసేమియాను నివారించవచ్చు

మహబూబాబాద్ టౌన్,మే8,ప్రభాతవార్త:

ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో తలసేమియా వ్యాధిని నివారించవచ్చని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సివిల్ సర్జన్ ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సుధీర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం జిల్లా ఆసుపత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని వారు సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా ఒక వంశపారంపర్య రక్త సంబందిత వ్యాధి అని రక్తంలో హిమోగ్లోబిన్ సరైన విదంగా తయారవదని తద్వారా రక్తహీనత వస్తుందన్నారు. యువత వివాహానికి ముందు రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా తలసేమియా బారిన పడే పిల్లల జననాన్ని తగ్గించవచ్చన్నారు. అనంతరం సికిల్‌సెల్ ప్రొగ్రాం అధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ 2025సెప్టెంబర్ నుండి నేటి వరకు 4050గర్భిణీ స్త్రీలకు తలసేమియా హెచ్‌పిఎల్‌సి పరీక్ష నిర్వహించగా అందులో 114మందికి మైనర్ తలసేమియా కాగా, ఒకరికి మేజర్ తలసేమియా నిర్ధారించడం జరిగిందన్నారు. అనంతరం వారి ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లోని బ్లడ్ బ్యాంకులో ఐదుగురికే రక్తదానం చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు లక్ష్మినారాయణ, విరాజిత, అనిత, డిప్యూటిమాస్‌మీడియా కొప్పు ప్రసాద్, పురుషోత్తం, స్వామి, శ్రీనివాస్, లోక్య, నిఖిల్, విగ్నేష్, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



రామప్ప భూముల కౌలు వేలం పాట

ఆలయానికి 2,82,500 రూ ఆదాయం

వెంకటాపూర్(రామప్ప), ప్రభాత వార్త :: :



మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయ భూములు 20262027 సం :నకు గాను రెండు పంటలు కౌలు కాస్తు చేసుకోను హక్కునకు బహిరంగ వేలం నిర్వహించగా 2,82,500 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లడుతూ శుక్రవారం దేవస్థాన కార్యలయంలో పర్యవేక్షణ అధికారి ఈవో బిల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా రామానుజపూర్ శివారు, లక్మిదేవి పేట తొమ్మిది ఎకరాల తొమ్మిది గుంటలకు 1,40,000, పాలంపేట, గార్లగడ్డ మూడు ఎకరాల పదకోండు గుంటకు 1,10,000, వెంక టాపూర్ శి వారు రెండు ఎకరాల రెండు గుంటలకు 32,500రూపాయలు ఆదాయం వచ్చినవని మొత్తం 282500 రూపాయలు గతం కంటే 44,500 ఆదాయం సమకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ,సిబ్బంది అవినాష్ రెడ్డి, మార్క సంతోష్, గుడిమల్ల సంతోష్, దామోదర్, రత్న కుమారి, రైతులు పాల్గొన్నారు. మిగత గోవిందరావుపేట, రామానుజపూర్, బుద్దారం, గ్రామాల రైతులు రానందున పాటను వాయిదా వేసీనట్లు ఈవో తెలిపారు.

రైతువేదికలో మత్స్యకార సహకార సంఘాల ఎన్నికలు ప్రారంభం

పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు

సాసైటీ అధ్యక్షుడిగా మోపిదేవి వెంకటేశ్వర్లు

పసర ఎస్సై తాజుద్దీన్

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోనిచల్వాయి రైతువేదికలో శుక్రవారం ఉదయం మత్స్యకార సహకార సొసైటీ ఓటర్ల 427 మంది ఉన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి 332 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని, 77!! పోలింగ్ నమోదయిందని అధికారులు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఉదయం 7 గంటల నుంచే మత్స్యకార సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రానికి చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు.ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పస్రా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.పరిస్థితి పూర్తిగా ప్రశాంతంగా ఉందని పస్రా ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు. ఓటర్లు పోలీసులకు పూర్తిగా సహకరిస్తూ శాంతియుతంగా ఓటు వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మత్స్యకార సొసైటీల అభివృద్ధికి ఈ ఎన్నికలు కీలకమని, సభ్యులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని అధికారులు తెలిపారు.రెండు గంటల నుంచి కౌంటింగ్ లెక్క ప్రారంభం అవ్వడంతో, 9 మంది డైరెక్టర్లు విజయం సాధించగా వారిపేర్లు దారం రాజు, మోపిదేవి వెంకటేశ్వర్లు, ఈర్ల నరసింహస్వామి, కుక్కల సమ్మయ్య, పుప్పాల కిరణ్ కుమార్, బోయిని ఐలయ్య, నిమ్మల భాస్కర్, మోపిదేవి సురేష్, రేగుల నాగరాజు,ఫలితాలు వెల్లడయ్యే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉంటారని ఎస్.ఐ. వెల్లడించారు.

నూతన అధ్యక్షుడు మోపిదేవి వెంకటేశ్వర్లు

మాట్లాడుతూ,మత్స్యకారుల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం. సొసైటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రతి సభ్యుడికి లబ్ధి చేకూరుస్తానని,చేప పిల్లల పంపిణీ, సబ్సిడీలు, మార్కెటింగ్ సౌకర్యాలు పెంచి ఆదాయం రెట్టింపు చేసేలా కృషి చేస్తానని ఆయన అన్నారు.సొసైటీ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటిస్తూ ప్రతి మూడు నెలలకోసారి లెక్కలు సభ్యుల ముందు చూపిస్తామని, ఐక్యత సభ్యులందరి సహకారంతో వివాదాలకు తావులేకుండా సంఘాన్ని ఐక్యంగా నడుపుతామని,ప్రభుత్వ పథకాలను సకాలంలో అందేలా చేసి మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచడమే నా బాధ్యతఆయన అన్నారు.

పసర రామాలయంలో ఘనంగా హోమం నిర్వహించిన ఆంజనేయ భక్తులు

గోవిందరావుపేట ప్రభాతవార్త



పసరలోని శ్రీ రామాలయంలో ఆంజనేయ భక్తులు శుక్రవారం, ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు.ఉదయం 6 గంటలకు స్వామివారికి అభిషేకం, అనంతరం గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమైంది.ఆంజనేయ స్వామికి సింధూర అలంకరణ చేసి, 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అఖండ సుందర పారాయణంహోమంలో భాగంగా నవగ్రహ శాంతి, లోక కల్యాణం కోసం వేద పండితులు డిగ్రీ రంగాచార్యులు, సునీల్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రోచ్చారణలు చేశారు.భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి హోమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.హోమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా 200 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు రంగాచార్యులు మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం ఇలాంటి సేవలు కొనసాగుతాయని తెలిపారు. గ్రామ పెద్దలు, భక్త బృందం సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ కుల ధనంజయ, గండు రాంబాబు గౌడ్, మాచర్ల వెంకన్న, డాక్టర్ కుమార్ స్వామి, కొండి మహేందర్, గజ్జి కుమార్ స్వామి, బండి మణికంఠ, ఎడవల్లి వెంకటరెడ్డి, పగడాల మల్లారెడ్డి, గోసుల రవి, మహేందర్,అభిలాష్, సప్పిడి సతీష్ రెడ్డి, పట్టపు మల్లారెడ్డి, నాగరాజు, శ్రీకాంత్, భరత్ రెడ్డి, సతీష్, సాంబశివరావు, రమేష్, నర్రా కిషోర్, నరసయ్య, గోనెల రాజ్ కుమార్, గణేష్, తోట్టి అఖిల్, రేగుల రాజేష్, ఏనే శ్రీనివాస్, ఏలేటి రాజు,సంపత్, వాసు, ప్రకాష్, రామారావు, రాజేష్, ప్రశాంత్, సిద్దు, భక్తులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ముందే వ్యక్తి ఆత్మహత్య

భార్య 6 నెలలుగా కాపురంకు రావడం లేదంటూ ఆవేదన

భూపాలపల్లి టౌన్, ప్రభాతవార్త, మే 8:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. భార్య కాపురానికి రావడం లేదనే మనస్తాపంతో ఓ వ్యక్తి ఏకంగా పోలీస్ స్టేషన్ ముందే చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారంభూపాలపల్లి మండలం నాగారం గ్రామానికి చెందిన పింగిళి కరుణాకర్ రెడ్డి గత కొంతకాలంగా కుటుంబ సమస్యలతో సతమతమవుతున్నారు. తన భార్య గత ఆరు నెలలుగా కాపురానికి రావడం లేదని, తనను ఒంటరిని చేసిందని ఆయన తీవ్ర ఆవేదన చెందుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే మానసిక స్థితి దెబ్బతినడంతో, కుటుంబ సభ్యులు ఆయనను చికిత్స నిమిత్తం స్థానిక జీజీహెచ్ లో చేర్పించారు. జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న కరుణాకర్ రెడ్డి, అక్కడి నుండి బయటకు వచ్చి నేరుగా సమీపంలోని పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. ఎవరూ గమనించని సమయంలో స్టేషన్ ఆవరణలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకున్నారు. కొద్దిసేపటి తర్వాత గమనించిన పోలీసులు మరియు స్థానికులు వెంటనే ఆయనను కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే ప్రాణాలు విడిచారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భార్య విడిచి వెళ్లడం, దానికి తోడు మానసిక అనారోగ్యం తోడవ్వడంతోనే కరుణాకర్ రెడ్డి ఈ విపరీత నిర్ణయం తీసుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నాగారం గ్రామవాసి పోలీస్ స్టేషన్ ముందే ఆత్మహత్యకు పాల్పడటంతో ఆ గ్రామంలోనూ, భూపాలపల్లిలోనూ విషాద ఛాయలు అలముకున్నాయి.



తొర్రూరు వార్త

కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

నెల్లికుదురు మే 8 ప్రభాతవార్త :



పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కల్పించాలని మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ క్షేత్ర సహాయకుడు రవీందర్ కు సూచించారు శుక్రవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించిన అనంతరం మాట్లాడారు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని కూలీలకు నీడ కొరకు టెంట్లు, త్రాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, ఏర్పాటు చేయాలని అన్నారు వేకువ ఎండ ప్రభావం తప్పించుకోవచ్చని అన్నారు కొలత ప్రకారం పనిచేయాలని నిబంధనల ప్రకారం పనిచేసిన వారికి పూర్తిస్థాయి రోజువారి కూలీ వస్తుందన్నారు అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్స్ పంపిణీ చేశారు సందర్భంగా ఆయన వెంట ఉప సర్పంచ్ పిట్టల ఉప్పలయ్య పంచాయతీ కార్యదర్శి ఎర్ర రవి వార్డు సభ్యులు బొల్లు మురళి, జెల్ల పరశురాములు, బొమ్మన బోయిన స్వరూప, పిడుగు అనంతలక్షి మ్మ తదితరులు ఉన్నారు

మంగ్యా నాయక్ ను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



నెల్లికుదురు మే 8 ప్రభాతవార్త :

అనారోగ్య కారణాలవల్ల హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ తండ్రి మంగ్యా నాయక్ ను శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ పట్నం శెట్టి నాగరాజు తో కలిసి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు ఆయన త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షి ంచారు ఈ సందర్భంగా ఆయన వెంట నాయకులు బండ ఉపేందర్, గంకిడి ఎల్లారెడ్డి, జర్నలిస్టు చందా శ్రీనివాస్ ఉన్నారు

ఎర్రబెల్లి గూడెంలో సీసీ కెమెరాల ఏర్పాటు

నెల్లికుదురు మే 8 ప్రభాతవార్త :



మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలో స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ గుండెబోయిన ఉష అశోక్, ఉప సర్పంచ్ జిలకర సాంబమూర్తి తెలిపారు శుక్రవారం వారు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నిరోధించడానికి లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తినప్పుడు నేరస్తులను గుర్తించడానికి దొంగతనాలు జరగకుండా నివారించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం తమ గ్రామానికి ఎంతగానో తోడ్పడుతుందని సంతోషం వ్యక్తం చేశారు కెమెరాల ఏర్పాటుకు సహకరించిన పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారి వెంట పంచాయతీ కార్యదర్శి అజ్మతుల్లా వార్డు సభ్యులు గ్రామస్తులు ఉన్నారు

షెడ్యూల్ ఏరియా గిరిజన వడ్డీ వ్యాపార నిషేధ చట్టాన్ని, 1/70 పిసా చట్టాలను అమలు చేయాలి

కొత్తగూడ మే 08 ప్రభాతవార్త :

1960 షెడ్యూల్ ఏరియా గిరిజన వడ్డీ వ్యాపార నిషేధ చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేసి,1/70 పిసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జాతీయ అధ్యక్షుడు ఈసం సుధాకర్, ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యనిర్వకాహాధ్యక్షులు ముత్తిరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లం కోటి జాతీయ నాయకులు కల్తి వీరస్వామి, పొడెం బాబు ప్రభుత్వాన్ని డిమామాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ అధ్యక్షతన మండల కేంద్రంలోని స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 18 నాడు తుడుందెబ్బ భారీ బహిరంగ సభను 03.06.2026 కు నిర్వహించాలని తీర్మానించడం జరిగిందన్నారు. 3 తేదీన పాకాల కొత్తగూడ కేంద్రంలోని భారీ బహిరంగ సభను శ్రీ గుంజేడు ముసలమ్మ తల్లి ప్రాంగణంలో నిర్వహించడం



జరుగుతుందని ఈ సభకు రాష్ట్రంలోని ఆదివాసి ప్రజలు యువకులు, విద్యార్థులు మహిళలు రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచారు. బహిరంగ సభ డిమాండ్స్ చట్టబద్ధత లేని లంబాడి సుగాల బంజారాలనుఎస్టీ జాబితా నుండి తొలగించాలి. 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోని 29 శాఖల్లో జీవోలను కలిపి ఏజెన్సీ ఉద్యోగాల చట్టం చేయాలి. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి. 1960 షెడ్యూల్ ఏరియా గిరిజన వడ్డీ వ్యాపార నిషేధ చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేయాలి. 1/70 పిసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. పోడు భూములకు శాశ్వత పట్టాలు ఇవ్వాలి ప్రభుత్వం బ్యాంకు రుణాలు ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా కమిటీలు నాయకులు కుంజ నరసింహారావు, బొల్లి సారయ్య, వుల్సం మునేష్ కుమార్, గొంది వినయ్ కుమార్, ఇరుప వాసు, సిద్ద బోయిన సారంగపాణి శ్రీకాంత్ పాల్గొన్నారు

పశు అభివృద్ధిపై వైద్య శిబిరం



కొత్తగూడ మే 8 ప్రభాతవార్త :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ పశువైద్యాధికారి శ్రీకాంత్ అధ్యక్షతన ఉప సర్పంచ్ కంగల శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం దూడల ప్రదర్శన మరియు నటల నివారణ మందులు త్రాగించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ అరుణ్, అనూష, గోపాలమిత్ర చీనూరి వెంకటేశ్వర్లు, శివ రాహుల్

వడ్డీ వ్యాపారులను వదిలి బ్యాంకుల సేవలు పొందండి

యుబిఐ ఛీఫ్ జనరల్ మేనేజర్ రవీందర్‌బాబు

గూడూరు, మే 8, ప్రభాతవార్త



వ్యవసాయ, వ్యాపారాభివృద్ధి కోసం రైతులు, వ్యాపారులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వ బ్యాంకులు అందించే రుణ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోన్ ఛీఫ్ జనరల్ మేనేజర్ రవీందర్‌బాబు కోరారు. ఆ బ్యాంకువారి ఆధ్వర్యంలో గూడూరులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ తెలంగాణ రాష్ట్రంలో 700 బ్రాంచిలతో రూ.2.08 లక్షల కోట్ల వ్యాపారంతో అతిపెద్ద రెండవ బ్యాంకుగా కొనసాగుతున్నదన్నారు. తమ బ్యాంకు బ్రాంచిల్లో రూ.98 వేల కోట్ల డిపాజిట్లు ఉంటే 1.09 లక్షల కోట్లు రుణాల రూపంలో ఖాతాదారులకు అందివ్వడం జరిగిందన్నారు. డిపాజిట్ల కన్నా ప్రజలకిచ్చే రుణాల శాతమే ఎక్కువగా ఉందన్నారు. రాష్ట్రంలోని 85,500 మహిళా పొదుపు సంఘాలకు రూ.7022 కోట్లు రుణాలు ఇవ్వగా 7.50 లక్షల మహిళలు లబ్ధి పొందుతున్నారన్నారు. వరంగల్ రీజియన్‌లో తమ బ్యాంకు బ్రాంచిలు 13.50 వేల కోట్ల వ్యాపారం చేస్తుండగా అందులో రూ.4 వేల కోట్లు రైతులకు పంట రుణాల కింద అందజేసినట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో తమ బ్యాంక్ బ్రాంచీలలో రూ.500 కోట్లు డిపాజిట్ల రూపంలో ఉండగా రూ.1500 కోట్లు రుణాల పంపిణి చేపట్టినట్లు తెలిపారు. యబిఐ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం కింద విద్యావంతులైన యువతీయువకులకు రాష్ట్రంలోని 9 జిల్లాల్లో శిక్షణా కేంద్రాలు నిర్వహించడం జరుగుతున్నదని, వీటి ద్వారా వివిధ రంగాల్లో స్వయం ఉపాధి పొందే అవకాశం లభిస్తున్నదన్నారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమం ద్వారా పలు పథకాలు అమలు చేస్తున్నట్లు సిజిఎం తెలిపారు.

బ్యాంకర్ల సాయంతో పేద వర్గాలకు లబ్ధి కోసం కృషి

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుసేన్‌నాయక్



గూడూరు, మే 8, ప్రభాతవార్త

బ్యాంకర్లు సమాజిక భాధ్యత కింద అందిస్తున్న సహాయ సహకారాలతో పేద వర్గాలకు లబ్ధి చేకూర్చే దిశగా తన వంతు కృషి చేయడం జరుగుతున్నదని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమం కింద రైతులకు అందజేస్తున్న స్ప్రేయర్ పంపులను పంపిణి చేసేందుకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేవలం ఎస్టీ కమీషన్ సభ్యుడిగా మాత్రమే కాకుండా గ్రామీణ పేదరిక సమాజం నుండి ఆ స్థాయికి ఎదిగిన తాను అదే గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద వర్గాలకు ఎదో రకంగా చేదోడువాదోడుగా నిలిచే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ చొరవతో తనకు దక్కిన ఈ గౌరవానికి కృతజ్ఞతగా కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం కూడా తన భాధ్యతగా ముందుకు సాగుతున్నానన్నారు. బ్యాంకర్ల సాయంతో గతంలో బిటెక్ చదువుతున్న పేద విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు ఇప్పించడం జరిగిందని, జూన్‌లో పాఠశాలల పునఃప్రారంభం తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద బాలికలకు 5 వేల సైకిళ్లు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు పూర్తి ఐసియు సౌకర్యాలతో ఉన్న రూ.కోటిన్నర విలువగల అంబులెన్స్‌ను కూడా స్వచ్ఛందగా ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం యూనియన్ బ్యాంకు వారి సహకారంతో పేద రైతులకు సుమారు రూ.95 లక్షల విలువ గల వెయ్యి స్ప్రేయర్ పంపులు ఇచ్చే విధంగా ఒప్పించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, తొలి విడతగా గూడూరు, కొత్తగూడ, గంగారం, కురవి తదితర మండలాలకు చెందిన 400 మందికి స్ప్రేయర్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు పూర్తి స్థాయిలో సహకరించిన జిల్లా కలెక్టర్‌కు హుసేన్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సాహంగా పనిచేసే ఇలాంటి అధికారులు ఉన్నపుడే పేద వర్గాల వారికి న్యాయం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేసే రైతులను ఆదుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పంటల సాగుపై రైతులను ఎప్పటికప్పుడు చైతన్య పరచే కార్యక్రమాలను వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో వ్యవసాయాధికారులు రైతులతో సంబంధాలు కలిగి ఉండడంలేదన్న ఆరోపణలు రావడం దురదృష్టకరమన్నారు. ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో రైతుల సంక్షేమం కొరకు వివిధ రకాల పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అంతేకాక జాతీయ రహదారుల అభివృద్ధి వేగంగా కొనసాగుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్, యూనియన్ బ్యాంక్ సిజిఎం రవీందర్‌బాబు, డిజిఎం కమలాకర్, డిఎఓ సరిత, తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ సత్యనారాయణ, ఎల్‌డిఎంలు రాజు, యాదగిరి, ఎడిఎ శ్రీనివాసరావు, ఎఓ అబ్దుల్‌మాలిక్, గూడూరు బ్రాంచి మేనేజర్ రవి, ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

పాగుళ్లపల్లిలో హైటెన్షన్.

కొత్తగూడ మే 08 ప్రభాతవార్త :

కోర్టులో కేసు ఉండగా పనులేలా అధికారులను నిలదీసిన గిరిజనులు. భారీగా మోహరించిన పోలీసులు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ ఆర్ ఆర్)అటవీ శాఖ భూమిని కోల్పోవడంతో, దానికి బదులుగా ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామ శివారులోని 73.1 ఎకరాల రెవెన్యూ భూమిని (బిళ్ళ భూమి) అటవీ శాఖకు బదలాయించింది. అయితే, ఈ భూమిపై తాము ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నామని, ఇది మా గ్రామ మూగజీవాలకు జీవనాధారమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారునేడు పనులు ప్రారంభించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసు బలగాలను రంగంలోకి దించారు. పోలీసుల పహారా మధ్య పనులు కొనసాగించేందుకు అధికారులు ప్రయత్నించగా, గ్రామస్తులు అడ్డం పడటంతో తోపులాట చోటుచేసుకుంది. తమకు న్యాయం



జరిగే వరకు పోరాటం ఆపబోమని బాధితులు స్పష్టం చేస్తున్నారు. మేము సాగు చేసుకుంటున్న భూమిని మాకు చెప్పకుండా అటవీ శాఖకు ఇచ్చారు. హైకోర్టులో కేసు నడుస్తోంది, స్టే ఉంది. అయినా అధికారులు పోలీసులను అడ్డం పెట్టుకుని దౌర్జన్యం చేస్తున్నారని గ్రామస్థులు అంటున్నారు. ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకే మేము సరిహద్దులు ఏర్పాటు చేస్తున్నాము. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు

ఉప్పరపల్లిలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు

కేసముద్రం మే 8 ప్రభాతవార్త...

.. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో సర్పంచ్ ఎర్రుల సునిత కుమరస్వామి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడుతూ ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో కెమెరాల ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నామని అన్నారు. ఉప్పరపల్లి గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రాంతాల్లోఆరు కెమెరాలు అమర్చినట్లు వాటి విలువ సుమారు 85000/ తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చు. దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడంతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కూడా ఇవి ఉపయోగపడతాయి. గ్రామాభివృద్ధికి సర్పంచ్ తీసుకున్న ఈ చర్య అభినందనీయం. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలి అని పిలుపునిచ్చారు.గ్రామస్తులు కూడా సీసీ కెమెరాల ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. 24 గంటల నిఘాతో గ్రామంలో భద్రత పెరుగుతుందని, ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కుండే బాల కుమార్ మంద ప్రవీణ్ గ్రామ పెద్దలు సంకు శ్రీనివాస్ రెడ్డి ఎసల్ల సత్యనారాయణ, సుధ గాని విజేందర్,మంచాల కుమారస్వామి, కారోబార్ కంచ కట్టయ్య,ఏర్పుల కృష్ణ మహేందర్ తదితరులు పాల్గొన్నారు



ధాన్యాన్ని,మక్కల తరలింపుల్లో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

చిట్యాల, మే 8 ప్రభాతవార్త :

ధాన్యం, మొక్కల తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మండలంలోని దూత్ పల్లిలో గ్రామంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేపట్టారు. కల్లాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు తేమ శాతం తగ్గిన ధాన్యాన్ని వె ను వెంటనే కొనుగోడు చేసి త్వరిత వదిన తరలించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తరలింపు కేవలం లారీ ల పైనే ఆధార పడకుండా తక్కువ బస్తాలు ఉంటే ట్రాక్టర్ ల ద్వారా మ్యాపింగ్ చేసిన మిల్లుకు తరలించాలని అన్నారు.వాతావరణ సూచనల ప్రకారం కల్లాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం చిట్యాల మండల శివారులోని బాల మురుగన్ , శ్రీ ఆంజనేయ కాటన్ ఇండస్ట్రీలను పరిశీలించి, మక్కలు నిల్వ చేసుకునే వెసలు బాటు విధానాన్ని పరిశీలించారు. వే బ్రిడ్జిని తనికి చేశారు. ఓ పి ఎం ఎస్ లో నమోదు ఎంటర్ అవడం లేదన్న సమస్యను రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి మిల్లు లో నిల్వ చేసే మక్కలను



వర్షానికి తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొన్ని చోట్ల ఆన్లైన్ లో మక్క రైతుల వివరాలు ఓపిఎంఎస్ చూపించడం లేదని రైతులు జిల్లా కలెక్టర్ కు తెలుపగా వ్యవసాయ శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రాప్ బుకింగ్ సక్రమంగా జరగక పోతే రైతులు ఇబ్బందులు పడవలసి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మక్కా రైతుల పంట వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. మక్కలు అమ్ముకునే రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం చిట్యాల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ను తనిఖీ చేశారు . కొనుగోలు చేసిన మక్కల బస్తాల బరువును కాంటా వేసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.మక్కల రైతులు తమ స్వంత ఖర్చులతో మక్కలను గోదాములకు తరలిస్తే ప్రభుత్వం గన్ని సంచుల ఖర్చు, రవాణా ఖర్చు అందిస్తుందని తెలిపారు. మార్క్ ఫెడ్ అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని కల్లాలలోని ప్రతి ధాన్యం గింజ మిల్లులకు తరలించే వరకు కృషి చేయాలని సూచించారు.సిగ్నల్ సమస్య వల్ల ఆన్లైన్ లో నమోదు కావడం లేదని కొంతమంది రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసి ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు.అనంతరం మొగుళ్ళ పల్లి మండల కేంద్రంలోని ఆధునిక వ్యవసాయ గిడ్డంగిని పరిశీలించి నిల్వల వివరాలు గిడ్డంగి విస్తీర్ణం అడిగి తెలుసుకున్నారు. రేగొండ మండలం రూపిరెడ్డి పల్లిలో గల సహకార సంఘం భవనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎస్ఓ కిరణ్ కుమార్, సహకార అధికారి వాలియ నాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, మార్క్ ఫెడ్ అధికారి శ్రీలత, మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పంటల మార్పిడి దిశగా రైతులను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్

గూడూరు, మే 8, ప్రభాతవార్త

సంవత్సరాల తరబడి కేవలం వాణిజ్య పంటలను పండించడమే కాకుండ మార్కెట్లో నిజమైన డిమాండ్ ఉన్న పంటలను పండించేందుకు నేడు రైతులను పంట మార్పిడి దిశగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, అందుకు గ్రామాలలో ప్రజా ప్రతినిధుల నుండే ఈ మార్పు ప్రారంభం కావాలని, తాము పంట మార్పిడి చేపట్టి ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ కోరారు. గూడూరులో శుక్రవారం యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. పంటమార్పిడిపై రైతులకు అవగాహన కలిగించేందుకు సర్పంచ్‌లు, పిఎసిఎస్‌లు ముందుకు రావాలన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న మేరకే పంటలు పండించే దిశగా రైతులు ధృష్టి సారించాలని, అవసరానికి మించి వాణిజ్య



పంటలు పండించి మార్కెటింగ్ కొరకు ప్రభుత్వంపై ఆధారపడే విధానానికి స్వస్తి పలికే ప్రయత్నం చేయాలన్నారు. పండించిన పంటలు మద్దతు ధరకు ప్రభుత్వం కొనాలని రైతులు ఆశించడంలో తప్పులేదని, అయితే ప్రభుత్వంపై భారం పడే విధంగా చేయవద్దని అన్నారు. కేవలం మక్కజొన్న, ప్రత్తి, మిర్చి పంటలే కాకుండా నువ్వులు, పొద్దుతిరుగుడు, వేరుశనగ పంటలకు కూడా ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఈ పంటలు పండించకుండానే మనకు మార్కెట్‌లో సంబంధిత నూనెలు పుష్కలంగా లభిస్తున్న తీరు వాటి విశ్వసనీయతపై అనుమానం కలిగించకమానదన్నారు. పంటలకు యూరియాను అధికంగా వాడడంలో మహబూబాబాద్ జిల్లా ముందు వరసలో ఉందని అన్నారు. దీని వల్ల భూసారం పూర్తిగా దెబ్బతిని పంటల దిగుబడి పడిపోయే ప్రమాదం ఉందని నివుణులు చెపుతున్న క్రమంలో వ్యవసాయశాఖ ద్వారా రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపుతున్నప్పటికీ పెడచెవిన పెడుతున్నారన్నారు. భూసార పరీక్షలు చేసినపుడు ఆ భూముల్లో ఏ పంట అనువైనదో స్థిరీకరించిన విధంగానే రైతులు సాగుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ మార్కెటింగ్ మీద ఆధారపడి పంటలు పండించే పరిస్థితి నుండి రైతులు బయట పడాలని కోరారు. పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కలిగించే కార్యక్రమాలను వ్యవసాయశాఖాధికారులు నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. యూనియన్ బ్యాంకు సామాజిక భాధ్యత కార్యక్రమం కింద రైతులకు స్ప్రేయర్ పంపులు పంపిణి చేయడం హర్షణీయమన్నారు.

18 నుంచి వీవోఏల నిరవధిక సమ్మె

ఏపిఎంకు సమ్మె నోటీసు

అందజేసిన విఓఏల జేఏసీ

బయ్యారం,ప్రభాతవార్త,మే 8.

రాష్ట్రంలోని ఐకేపీ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వీవోఏ) తమ సమస్యల పరిషారం కోసం మరోసారి పోరాట బాట పట్టారు.ఈ నెల 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్టు వీవోఏల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటించింది.శుక్రవారం ఏపిఎం తిరుమల్ సింగ్ నోటీసు సమ్మె నోటీసును విఓఏల మండల అధ్యక్షురాలు ఆకుల వసంత, వెంకటలక్షి మ ఆధ్వర్యంలో అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిషరించకపోవడంతో,శ ాంతియుత పద్ధతిలో విధులను బహిషరించి నిరవధిక సమ్మె చేయాలని జేఏసీ ఏకగ్రీవంగా నిర్ణయించిందని తెలిపారు.వీవోఏల సమస్యల పరిషారానికై జేఏసీ ప్రధానంగా ఆరు డిమాండ్లను ప్రభుత్వం ముందు పెట్టింది.'వీవోఏల కనీస వేతనాన్ని రూ.20 వేలకు పెంచాలి. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి,హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలి.అర్హులైన వీవోఏలకు సీసీలుగా ఉద్యోగోన్నతి కల్పించాలి.వీవోఏలకు రూ.10 లక్షల ప్రమాద,ఆరోగ్య బీమా సౌకర్యం



కల్పించాలి.విధి నిర్వహణ కోసం ట్యాబ్‌ల సౌకర్యం కల్పించాలి.వయోపరిమితికి సంబంధించిన జీవో నంబర్ 58ని సవరించాలి' అని వారు కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలను పరిషరించాలని, లేనిపక్షంలో మే 18 నుంచి సమ్మె తప్పదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుగ్గిల కృష్ణకుమారి,కోశాధికారి జంపాల శ్రీను, మండల కమిటీ సభ్యులు కొరివి వెంకటలక్షి మ,జలగం ఉపేంద్ర,జీవిత, సునీత, వద్మ, లలిత, హిరామణి,సైదాబీ అశ్విని, తదితరులు పాల్గొన్నారు.



గీసుగొండ మండలంలోని చందయ్యపల్లి రైతుల ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

వ్యవసాయ సంయుక్త సంచాలకులు

ప్రొఫెసర్ వై.ప్రశాంత్. డా: మానస

గీసుగొండ ప్రభాతవార్త.

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సంయుక్త సంచాలకులు వై. ప్రశాంత్ ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు "అన్నదాత అవగాహన కార్యక్రమం " శుక్రవారం గీసుగొండ మండలం చందయ్యపల్లి గ్రామంలో నిర్వహించబడింది. రైతుల సాగు పద్ధతుల్లో మెళకువలు, ఆధునిక వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. వరంగల్ వ్యవసాయ పరిశోధనా కేంద్రానికి చెందిన శాస్త్రవేత్త డాూ వై. ప్రశాంత్ మాట్లాడుతూ రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని, రసాయన ఎరువుల వినియోగం నియంత్రించాలని సూచించారు. ముఖ్యంగా పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ పద్ధతుల గురించి వివరించారు.సూక్ష్మ జీవశాస్త్ర విభాగం శాస్త్రవేత్త డా: కె. మానస మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వివిధ రకాల జీవన ఎరువులు , వాటిని వాడే విధానం, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం,పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు.మండల వ్యవసాయాధికారి పి. హరిప్రసాద్ బాబు మాట్లాడుతూ భూసార పరీక్షలు చేపించుకొని నేల సంరక్షణల చర్యలు తీసుకోవాలన్నారు . రైతులు పంట అవశేషాలు తాగులబెట్టకుండా అవి భూమిలోనే కలిసే విధంగా చూడాలని వ్యవసాయ శాఖ ద్వారా సప్లై చేస్తున్న జీవన ఎరువులను, జీవ శీలింద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కాంగ్రెస్ నాయకులు ఖిఆకుల రుద్ర ప్రసాద్ఖి మాట్లాడుతూ గ్రామములో రైతులకు శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించడం ఎంతో ఉపయోగకరమని తెలిపారు పూర్వ వ్యవసాయ పద్ధతులను విడిచిపెట్టి అధిక రసాయన ఎరువులు వాడడం వదిలేసి ఆధునిక వ్యవసాయ పద్ధతులను సేంద్రీయ ఎరువులను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ. పి. స్మిత,గ్రామ సర్పంచ్ వి. మోనిక, వ్యవసాయ కళాశాల విద్యార్థులు రాకేష్, రమ్య సుమారు 60 మంది రైతులు పాల్గొన్నారు.

నర్సంపేట బస్టాండ్ కు శంకర్ గౌడ్ పేరు పెట్టాలి

మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి

ఆర్టీసీ బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం

మే 08, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :



ఆర్టీసీ కార్మికుల కోసం ఆత్మబలిదానం చేసుకున్న కోలా శంకర్ గౌడ్ పేరును నర్సంపేట డిపో బస్టాండ్ కు శంకర్ గౌడ్ ప్రయాణ ప్రాంగణ ంగా మార్చాలని శుక్రవారం హుస్నాబాద్ లో రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కి బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కిరణ్ మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకాంతాచారి ఆత్మబలిదానం, ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని కార్మిక సంఘాలను అనుమతించాలని తదితర 32 డిమాండ్ లతో జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు జరుగుతున్న సమ్మెలో ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా 40 వేల మంది కార్మికుల కోసం కోలా శంకర్ గౌడ్ ఆత్మ బలిదానం చేసుకోవడం యావత్ తెలంగాణ ఆర్టీసీ కార్మికులను శోకసముద్రంలో ముంచిందని, కాబట్టి కార్మికుల ఆశాజ్యోతి అయిన కోలా శంకర్ గౌడ్ కు నర్సంపేట బస్టాండ్ ప్రయాణం ప్రాంగణాన్ని కోలా శంకర్ గౌడ్ ప్రయాణ ప్రాంగణంగా మార్చాలని అలాగే ఆయన విగ్రహాన్ని నర్సంపేట బస్టాండ్ ముందు ఏర్పాటు చేసేందుకు శాఖ పరమైన అనుమతులు ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కుమార్

కొత్తగూడ మే 8 ప్రభాతవార్త



కొత్తగూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చొప్పరి కుమార్ నియామకమయ్యారు. మంత్రి సీతక్క చేతుల మీదుగా శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించడం ఆయనపై పార్టీ నాయకత్వానికి ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోందని, చిన్న వయస్సు నుంచే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్ముకొని, పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేసిన చొప్పరి కుమార్‌కు ఈ బాధ్యత రావడం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల మధ్య ఉంటూ, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ సేవా భావంతో ముందుకు సాగుతున్న ఆయనకు ఈ పదవి రావడం ఆయన కృషికి వచ్చిన గౌరవంగా చెప్పుకోవచ్చన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య , ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, ములుగు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సుమన్ రెడ్డి పాల్గొని చొప్పరి కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు

మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి..

నడికుడ,మే 08 (ప్రభత వార్త):



పరకాల నియోజకవర్గం నడికుడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కానుగుల బంగారుబాబు సతీమణి మాజీ ఎంపిటిసి కానుగుల సుజాత ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సుజాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని కుటుంబానికి ధైర్యం చెప్పారు.సుజాత గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి సేవాభావంతో పనిచేశారని చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

రాష్ట్రంలోశాంతి భద్రతలు కాపాడాలి..

మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి

పరకాల మే 8 (ప్రభాత వార్త)



రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో ఆరోపించారు. కరీంనగర్ లో గంగుల కమలాకర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి సంఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రాష్ట్ర సీఎం, హోంశాఖ మంత్రి రేవంత్ రెడ్డిలు తమ పదవులకు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్వయంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని మండిపడ్డారు. బిజెపి రౌడీల దాడిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫర్నిచర్, అద్దాలు, కారు ధ్వంసం అయ్యాయన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. దేశ హోంశాఖ సహాయ మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ శాంతిభద్రతలను కాపాడాల్సింది పోయి రౌడీలతో దాడి చేయించడం ప్రజాస్వామానికి గొడ్డలి పెట్టు అన్నారు.రాష్ట్రంలో ఒక శాసనసభ్యుడికి రక్షణ లేనప్పుడు సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో పట్టపగలే దొంగతనాలు, అత్యాచారాలు గుండాయిజం కాంగ్రెస్, బిజెపి పాలనలో జరుగుతున్నాయన్నారు

బెల్ట్ షాపుల రహిత గ్రామంగా కమలాపూర్

కమలాపూర్: ప్రభాత వార్త:



కమలాపూర్ ను బెల్ట్ షాపుల రహిత గ్రామంగా మార్చేందుకు గ్రామ పంచాయతీ సిద్ధమైంది. ఈ నెల 15 నుంచి గ్రామ పరిధిలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ పాలకమండలి తీసుకున్న తీర్మానం నేపథ్యంలో నిర్వాహకులతో శుక్రవారం సర్పంచ్ పబ్బు నతీష్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్ పబ్బు నతీష్ మాట్లాడుతూ. సమయపాలన లేకుండా అధిక ధరలకు మద్యం విక్రయించడం, రోడ్డు ప్రమాదాలు, నేరాల పెరుగుదలకు బెల్ట్ షాపులు కారణమవుతున్నాయన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసమే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.15వ తేదీ తర్వాత ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే రూ.10 వేల జరిమానా విధిస్తామని, సమాచారం ఇచ్చిన వారికి రూ.2 వేల రివార్డు ఇస్తామని హెచ్చరించారు. బెల్ట్ షాపులు బంద్ చేసిన వారికి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ నిర్ణయానికి ప్రజలు, పోలీసులు, ఎక్సైజ్ అధికారుల సహకారం కావాలని కోరారు.నిర్వాహకుల నుంచి సానుకూల స్పందన పంచాయతీ నిర్ణయానికి బెల్ట్ షాపుల నిర్వాహకులు కూడా మద్దతు తెలిపారు. పచ్చిమట్ల సదానందం అనే నిర్వాహకుడు స్వచ్ఛందంగా తన షాపును మూసివేస్తున్నట్లు లిఖితపూర్వకంగా పంచాయతీకి తెలిపారు. ఆయన నిర్ణయాన్ని సర్పంచ్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు అభినందించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు

ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు



కమలాపూర్: ప్రభాత వార్త.

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను కమలాపూర్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కమలాపూర్ బస్టాండ్ కూడలిలో జరిగిన ఈ వేడుకల్లో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. సేవే ధ్యేయంగా మంత్రి పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ పోషించిన పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపీలను పార్లమెంట్ సాక్షిగా ఎదిరించి, పెప్పర్ స్ప్రే దాడికి సైతం లెక్కచేయకుండా తెలంగాణ కోసం పోరాడిన ధీరుడాయన అని కొనియాడారు. ప్రజా సేవకుడిగా ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, సీనియర్ నేత డాక్టర్ మోటం కుమార్ స్వామి, జిల్లా డీసీ ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్, భీంపల్లి సర్పంచ్ వాసాల శ్రీనివాస్, ఉప్పల్ సర్పంచ్ నాగరాజు, కమలాపూర్ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, గోపాల్పూర్ సర్పంచ్ అశోక్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చీరాల రోహిత్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అధికారం దక్కదనే భయంతో కేటీర్

పరకాల మే 8 (ప్రభాత వార్త)



భవిష్యత్తులో కూడా అధికారం దక్కదనే భయంతోనే కేటీఆర్ తీవ్ర నిరాశ, అసహనానికి గురై, తెలంగాణ ప్రజానీకం అసహ్యించుకునేలా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నూతన కార్యదర్శి పాడి కల్పనాదేవి ప్రతాప్ రెడ్డిఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ రైతు సంగ్రామ సభలో కేటీఆర్ మాట్లాడిన తీరును ఆమె తప్పుబట్టారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమాన్ని విస్మరించి, నేడు రాజకీయ ప్రయోజనాల కోసం మాటలతో దాడులకు దిగడం వారి నిరాశ నిస్పృహలకు నిదర్శనమని విమర్శించారు. రైతు సంక్షేమం మరిచిన కేటీఆర్. పూర్తిగా రాజకీయ నిరాశ, ఆక్రోశానికి ప్రతిబింబమని కల్పనాదేవి వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీతో కుమ్మక్కై, వారిపై ఈగ వాలనివ్వకుండా కాపాడుతూ, అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే ప్రయత్నం బీఆర్ఎస్ అసలు రాజకీయ స్వరూపాన్ని బయటపెడుతోందని ధ్వజమెత్తారు. కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన చోట రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకోవడం ప్రజలను తప్పుదారిపట్టించిన సభను రైతు సంగ్రామ సదస్సుగా చెప్పుకోవడం శుద్ధ అబద్ధమని, అది అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ ఆక్రోశ సభ మాత్రమేనని విమర్శించారు. ఆ సమావేశానికి రైతులు కాదు, కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే హాజరయ్యారని తెలిపారు. అధికారం కోల్పోయిన నిరాశలో కేటీఆర్ నోటికొచ్చిన విధంగా మాట్లాడి, తన స్థాయిని తానే దిగజార్చుకున్నారని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు జరిగిన అన్యాయాలను ఆమె గుర్తు చేశారు. ధరణి పేరుతో లక్షలాది మంది రైతులను భూముల విషయంలో ఇబ్బందులకు గురిచేసి దగా చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతు సంక్షేమంలో చరిత్ర సృష్టిస్తోందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులన్నీ ప్రజాపాలనలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు విజయవంతంగా పూర్తవుతుందని అన్నారు. ఇప్పటికైనా తన స్థాయిని మరిచి దిగజారుడు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చేయవద్దని కోరారు

రైతుల సేవకే పునరంకితం పిఎసిఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య

పరకాల మే 8 (ప్రభాత వార్త)



వ్యవసాయ పరపతి సహకార సంఘం పదవి అవకాశం ఉన్నంతవరకు రైతుల సేవకి పునరంకితం అవుతానని పరకాల పిఎసిఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య అన్నారు. మళ్లీ వచ్చిన అవకాశంతో రైతుల సేవే పరమావధిగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. పరకాల సింగిల్ విండో కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ నాగయ్య తోటి డైరెక్టర్లతో కలిసి బాధ్యతలు స్వీకరించారు.గతంలోనే సింగిల్ విండో పాలకవర్గాల గడువు 14.2.2025లో ముగిసి పోయిన అనంతరం 24.2.2025 న రాష్ట్ర ప్రభుత్వం పాలకవర్గాల గడువును 6 నెలలు పొడిగించింది. మొదటిసారి ఇచ్చిన గడువు ముగియడంతో 3.9.2025న మరో 6 నెలలు గడువును పొడిగిస్తూ 2వ సారి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గడువు ముగియకముందే అర్ధాంతరంగ ప్రభుత్వం పాలకవర్గాలను 19.12.2025 రద్దు చేసింది.పాలకవర్గాల పొడిగింపుపై హైకోర్టు దాకా వెళ్లిందని,పాలకవర్గాలను తిరిగి యధావిధిగా కొనసాగించాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చైర్మన్లు బాధ్యతలు స్వీకరించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సింగిల్ విండో కార్యాలయంలో కార్యదర్శి నాగరాజు సమక్షంలో చైర్మన్ పలువురు డైరెక్టర్లు సమక్షంలో నాగయ్య బాధ్యతలు స్వీకరించారు.చైర్మన్ ను శాలువాతో కార్యదర్శి సత్కరించారు.అనంతరం పలువురు డైరెక్టర్లను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగయ్య మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు పర్సన్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టడం ఆనందదాయకంగా ఉందని అన్నారు.సింగిల్ విండో పాలకవర్గం గడువు ఉన్నంతవరకు రైతులకు అందదండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్ లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోళ్లు సవ్యంగా జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు. కేంద్రాలలో ఏవైనా సమస్యలు ఉంటే తనకు రైతులు సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి,డైరెక్టర్లు వంచగిరి శ్రీనివాస్, పిట్ట రమేష్, చెర్లపల్లి సునీత, కొలపాక అర్జున్, పోతరాజు సదయ్య, కోడపాక కృష్ణరాజు, కడుబేరి దేవేందర్ రెడ్డి, మంచుబోయిన కొంరయ్య, కొరివుల సిద్ధు, నాగుల ఆశోక్, బురి బిక్షపతి, కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

ష్టపడ్డ ప్రతి కార్యకర్త కు గుర్తింపు

పరకాల మే 8 (ప్రభాత వార్త)

కష్టపడ్డ ప్రతి కార్యకర్త ను కాంగ్రెస్ పార్టీ గుర్తింపు ఇస్తుందని మాజీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ అన్నారు.పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, జిల్లా కమిటీకి సభ్యులకు పరకాల పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు సన్మానం చేశారు.ఈ సందర్భంగా కోయ్యాడ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పక్షాన నిలబడి ఎప్పుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తూ అదే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించడం కాంగ్రెస్ పార్టీ ఘనత అన్నారు. బూతు స్థాయి నుండి అంచలంచెలుగా ఎదుగుతూ వస్తున్న కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి నేడు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఒంటేరు శ్రావణ్ కుమార్ ను నియమించడం సంతోషకరమన్నారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పని చేస్తే తప్పకుండా అవకాశాలు దక్కుతాయని మనందరం కూడా పార్టీని ఎంతో కష్టకాలంలో కాపాడుకొని సుదీర్ఘంగా పోరాటం చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలోనే నామినేట్



పదవులలో పార్టీ పదవులలో అందరికీ అవకాశాలు పొందే విధంగా క్రమశిక్షణతో పని చేయాలని పనిచేసినప్పుడు తప్పకుండా వారికి సముచిత స్థానం పార్టీ కల్పిస్తుందని కొయ్యడ శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చిన్నాల గోనాథ్ కార్యదర్శి ఎండి జాఫర్,స్పోకెన్ పర్సన్ చందుపట్ల రాఘవరెడ్డి,కమిటీ సభ్యులు వసుల విజయ, మాజీ మున్సిపల్ చైర్మన్ సో ద అనిత రామకృష్ణ, సమన్వయ కమిటీ సభ్యులు ఎక్స్ ఎంపీపీ రామ్మూర్తి,ఎండి రంజాన్ అలీ, బుర్ర రాజమౌళి,పోరండ్ల సంతోష్, పంచగిరి జయమ్మ, మెరుగు శ్రీశైలం గౌడ్, సదానందం గౌడ్ ,వసుల రమేష్, నల్లెల అనిల్, కౌన్సిలర్లు గూడెల్లి సదన్ కుమార్, బండి శ్రీధర్,సుధమల్ల రమేష్,పాలకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బి ఆర్ ఎస్ నాయకులకు లేదు.

హసన్ పర్తి, మే 8, ప్రభాతవార్త.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు ను విమర్శించే స్థాయి బి ఆర్ఎస్ నాయకులకు లేదని వీసం సురేందర్ రెడ్డి పేర్కొన్నాడు .హసన్ పర్తి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ని విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు లేదని ఘాటు విమర్శ చేశాడు. నాగరాజు గ నియోజకవర్గ అభివృద్ధి కొరకు, రైతుల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని కావాలని బి ఆర్ఎస్ నాయకులు అర్థం లేని ఆరోపణలు చేయడం తగదని అన్నాడు. ఎమ్మెల్యే రైతు సంక్షేమం కొరకు కృషి చేస్తూ రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని మూడు రోజుల కింద హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్ ల మార్కెటింగ్ అధికార సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని గుర్తు చేశాడు. గన్ని బ్యాగుల కొరత తీర్చడం కోసం ఎమ్మెల్యే వెంటనే స్పందించి రెండు లక్షల రూపాయలు సొంతంగా అందించడం జరిగిందని అన్నారు. వారం రోజుల క్రితం ఇల్లందు వరంగల్ వ్యవసాయ మార్కెట్లను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతుల సమస్యలు తెలుసుకున్నారని గుర్తు చేశాడు. పేద ప్రజల సమస్యలు తీర్చడానికి రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కార్యక్రమాన్ని నిర్వహించడం బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి కి పోవాలి కనిపించడం లేదా అని సేవ చేశాడు . ఆరూరి రమేష్ మాటలు వింటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని అన్నాడు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు తీవ్ర అన్యాయం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ రైతు భరోసా రైతులు పండించిన పంటలను ప్రభుత్వ రంగా సంస్థల ద్వార కొనుగోలు చేస్తూ రైతులకు బోనస్ ఇవ్వడం జరిగిందని వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశాడు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోలేపల్లి బుచ్చిరెడ్డి కాంగ్రెస్ నాయకులు రామాంచ ఐలయ్య కందుకూరి పున్నం చందర్ గారిగ రాజు లు పాల్గొన్నారు

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

హసన్ పర్తి, మే 8, ప్రభాతవార్త.



వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏరుకొండ శ్రీనివాస్ పేర్కొన్నాడు. గ్రేటర్ వరంగల్ లోని 65 డివిజన్ చింతగట్టుకు చెందిన ఏరుకొండ శ్రీనివాస్ ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగ నియమిస్తూ పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అవకాశం ఇవ్వడం పట్ల శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏరుకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి, నా ఎన్నికకు సహకరిం చిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డికి, ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కేఆర్. దిలీప్ కుమార్, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలను కలుపుకొని పోయి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు

ఆకాశవాణి వాకధాన్

విజయవంతంఆకాశవాణి సేవలు అద్వితీయం

ప్రభాత వార్త) సుబేదారి:

ఆకాశవాణి వాకధాన్ విజయవంతం అయ్యిందని ఆకాశవాణి వరంగల్ కేంద్రం కార్యక్రమ నిర్వహణ అధికారి, ప్రోగ్రాం హెడ్ మరియు స్టేషన్ ఇంచార్జ్ ఇల్లందుల రవికుమార్ అన్నారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆకాశవాణి 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా శుక్రవారం ఉదయం వాక్ థాన్ నిర్వహించారు.ఆకాశవాణి ప్రాంగణం నుంచి ప్రారంభమైన వాక్ థాన్ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వరకు సాగి మళ్లీ ఆకాశవాణిని చేరుకున్నదన్నారు.విపత్కర పరిస్థితుల్లో సైతం ఆకాశవాణి సేవలు అద్వితీయమన్నారు.స్థానికంగా ఉన్నటువంటి కవులు, రచయితలు,కళాకారులు మరియు వివిధ విభాగాల్లో పని చేస్తున్నటువంటి ప్రతిభావంతులతో, నిష్ణాతులతో పలు రకాల కార్యక్రమాలను అందించి వరంగల్ ఆకాశవాణి అందరి మన్ననలు పొందిందని అన్నారు.ఆకాశవాణి వరంగల్ కేంద్రానికి దేశంలోనే ప్రత్యేక స్థానం ఉందని, స్థానికంగా ఉన్నటువంటి ఎంతోమంది మేధావులు సైతం ఆకాశవాణి ద్వారా పలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారని,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆకాశవాణి సేవలు అద్వితీయమని కొనియాడారు.90 వసంతాల వేడుకల్లో గత 11 నెలలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలను వాక్ థాన్ ద్వారా ప్రజలకు పునరంకితం కావాలని ఆశయంతో ఉన్నామని,జూన్ 8వ తేదీ వరకు ఇటువంటి వినూత్న ,సృజనాత్మక కార్యక్రమాలు మరెన్నో శ్రోతలకి అందించనున్నామని తెలిపారు.గౌరవ అతిథిగా వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహసంచాలకులు డాక్టర్ ఉమా రెడ్డి హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకాశవాణి అనేక కార్యక్రమాలను రైతులకు చేరువ చేయడంలో ఇక్కడ ఉన్నటువంటి శాస్త్రవేత్తలు, అధికారులు ఎంతగానో తోడ్పడుతున్నారని, మునుముందు రైతులకు మరిన్ని కార్యక్రమాలు అందించాలని అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం పి.ఆర్.ఓ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆకాశవాణితో తన చిరకాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆకాశవాణి సిబ్బంది శ్రీనివాస్, శివ, నరేష్, విజయలక్ష్మి, శ్రీనివాస రాజు, శ్రీనివాస చారి, ఉషశ్రీ, , రామ్మూర్తి, రామ్మోహన్, అనిల్ ప్రసాద్ తో పాటు వ్యాఖ్యాతలు, విశ్రాంత ఉద్యోగులు, శ్రోతలు, వి ద్యార్థులు పాల్గొన్నారు

ఆకాశవాణి వాకధాన్ విజయవంతం

ప్రభాతవార్త. సుబేదారి:

ఆకాశవాణి వాకధాన్ విజయవంతం అయ్యిందని ఆకాశవాణి వరంగల్ కేంద్రం కార్యక్రమ నిర్వహణ అధికారి, ప్రోగ్రాం హెడ్ మరియు స్టేషన్ ఇంచార్జ్ ఇల్లందుల రవికుమార్ అన్నారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆకాశవాణి 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా శుక్రవారం ఉదయం వాక్ థాన్ నిర్వహించారు.ఆకాశవాణి ప్రాంగణం నుంచి ప్రారంభమైన వాక్ థాన్ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వరకు సాగి మళ్లీ ఆకాశవాణిని చేరుకున్నదన్నారు.90 వసంతాల వేడుకల్లో గత 11 నెలలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలను వాక్ థాన్ ద్వారా ప్రజలకు పునరంకితం కావాలని ఆశయంతో ఉన్నామని,జూన్ 8వ తేదీ వరకు ఇటువంటి వినూత్న ,సృజనాత్మక కార్యక్రమాలు మరెన్నో శ్రోతలకి అందించనున్నామని తెలిపారు.గౌరవ అతిథిగా వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహసంచాలకులు డాక్టర్ ఉమా రెడ్డి హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకాశవాణి అనేక కార్యక్రమాలను రైతులకు చేరువ చేయడంలో ఇక్కడ ఉన్నటువంటి శాస్త్రవేత్తలు, అధికారులు ఎంతగానో తోడ్పడుతున్నారని, మునుముందు రైతులకు మరిన్ని కార్యక్రమాలు అందించాలని అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం పి.ఆర్.ఓ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆకాశవాణితో తన చిరకాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆకాశవాణి సిబ్బంది శ్రీనివాస్, శివ, నరేష్, విజయలక్ష్మి, శ్రీనివాస రాజు, శ్రీనివాస చారి, ఉషశ్రీ, , రామ్మూర్తి, రామ్మోహన్, అనిల్ ప్రసాద్ తో పాటు వ్యాఖ్యాతలు, విశ్రాంత ఉద్యోగులు, శ్రోతలు, వి ద్యార్థులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ అంతరాయం

వినియోగదారులు సహకరించాలి

ఆత్మకూరు, ప్రభాతవార్త మే 8:

నేడు రెండవ శనివారం సందర్భంగా ఆత్మకూరు మరియు పెద్దాపూర్ సబ్‌స్టేషన్లలో నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు ఏఈ తెలిపారు. దీంతో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఆత్మకూరు సబ్‌స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు, తిరుమలగిరి, గూడెపాడు, కొత్తగట్టు, మల్కపేట, కటాక్షపూర్, హౌజ్‌బుజుర్గ్ గ్రామాలతో పాటు పెద్దాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పెద్దాపూర్, చొల్లపెల్లి, అగ్రంపాడు, బొత్తలపల్లి, ఒగ్గాయ్యపల్లి, అక్కంపేట, నాగయ్యపల్లి, లింగమడుగుపల్లి తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. అందువల్ల వినియోగదారులు, రైతులు సహకరించాలని ఏఈ ఆపరేషన్ ఆత్మకూరు విజ్ఞప్తి చేశారు

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

పరకాల మే 8 (ప్రభాత వార్త)

సీఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.జే. థామస్ అకాల మరణం చెందడంతో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.పరకాల పట్టణంలోని సీఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాలలో దీర్ఘకాలంగా ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించిన కే.జే. థామస్ మృతిపట్ల చల్లా ధర్మారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల పురపాలక సంఘం ఒకటవ వార్డు కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి, బీఆర్ఎస్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి, దుంపేటి నాగరాజు, బండారి సుగుణాకర్, కోటి, మడికొండ ఆనంద్, చక్రి, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కుమారుని పెండ్లికి హాజరై ఆశీర్వదించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త మే



రాయపర్తి మండల కేంద్రంలో తిర్నాపల్లి గ్రామంలో చెందిన మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు యొక్క కుమారుని వివాహ వేడుకలకు హాజరై ఆశీర్వదించిన టిపిసిసి అధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఆశీర్వదించడం జరిగింది.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు

(02)వ్యక్తులకి శిక్ష

కాజీపేట్ మండల్ మే8(ప్రభాతవార్త)

కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్,పి.వెంకన్న,పరిధిలో(09) తొమ్మిది మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో(02)ఇద్దరికి మొతాదు కు మించి మద్యం సేవించిగా వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా,(02)వ్యక్తుల నీ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజశేఖర్ రెడ్డి.1)బైరి.సంతోష్ తండ్రి సింహాచలం,2)రవిరాకుల.విజయ్ కుమార్ తండ్రి ఈశ్వరయ్యకు రెండు రోజుల జైలు శిక్ష విధించగా వారిని హుజురాబాద్ సబ్ జైలుకు వంపనైనది

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

హసన్ పర్తి, మే 8, ప్రభాతవార్త.

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏరుకొండ శ్రీనివాస్ పేర్కొన్నాడు. గ్రేటర్ వరంగల్ లోని 65 డివిజన్ చింతగట్టుకు చెందిన ఏరుకొండ శ్రీనివాస్ ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగ నియమిస్తూ పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అవకాశం ఇవ్వడం పట్ల శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏరుకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి, నా ఎన్నికకు సహకరిం చిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డికి, ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కేఆర్. దిలీప్ కుమార్, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలను కలుపుకొని పోయి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు